



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

మంగళవారం, 10 ఫిబ్రవరి 2026

పేజీలు 15


# ఏమిటి కోటేశ్వరరావు కథ..?




**విద్యుత్ శాఖ స్టోర్ లో ఆంతర్యం ఏమిటి?**

**అసలు కోటేశ్వరరావు ఎవరు**

**అనంతపురం జిల్లాలో విద్యుత్ శాఖ ప్రధాన స్టోర్ లో ఏమిటి కోటేశ్వరరావు కథ..**

**విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రధాన స్టోర్ వ్యవహారం అత్యంత ప్రశ్నార్థకంగా మారింది. విద్యుత్ శాఖకు సంబంధించి అసలు ఈ కోటేశ్వరరావు ఎవరు అనే ప్రశ్న పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతోంది. కోటేశ్వరరావుకు ఈ స్టోర్ కు ఏమిటి సంబంధం అంటూ పెద్ద ఎత్తున అటు ఉద్యోగులలోను ఇటు కాంట్రాక్టర్ లో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. స్టోర్ వ్యవహారాలలో అన్ని తానై ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కనీసం నిబంధనలకు పాటించకుండా కేవలం తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ భారీ మొత్తంలో చేతులు డబ్బులు మారిందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్**

స్టోర్ ప్రధానంగా కొందరి చెప్పు చేతుల్లో ఉంచుకొని అసాంఘిక కార్యకలాపాలకు అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతు న్నాయి. నిత్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కొనసాగాల్సిన మెటీరియల్ కనీస పర్యవేక్షణను పూర్తిగా సంబంధిత ఉన్నతాధికారులు పూర్తిగా విస్మరించారని దీంతో ఇక్కడ వ్యవహారం అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతోందని విమర్శిస్తున్నారు. కనీస పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేయడంతో ఇష్టానుసారమైన వ్యవహారంతో భారీ మొత్తంలో ప్రభుత్వానికి విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిలే పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. ప్రధానంగా స్టోర్ లో వేస్టేజ్ కు సంబంధించి సమగ్ర నివేదికలు ఉండాల్సిన అవసరం ఉన్న వాటిని ఎలాంటి నివేదికలు

04 పేజీలో



# కార్యాలయానికి మరమ్మతులు చేయించండి సారు

**మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న కార్యాలయ సిబ్బంది, ప్రజలు**

**రాప్తాడు మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ కార్యాలయంలో మౌలిక వసతులు లేక కార్యాలయ సిబ్బంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఉన్నతాధికారుల స్పందించి కార్యాలయానికి మరుగుదొడ్లు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కార్యాలయ సిబ్బంది ప్రజలు కోరుతున్నారు. కార్యాలయానికి ప్రధాన ద్వారం పూర్తిగా చెదలు పట్టి శిథిలావస్థకు చేరుకుందని ఈ ద్వారం ద్వారా విషపు పురుగులు కార్యాలయం లోపలికి వస్తున్నాయని నిత్యం భయాందోళనతో విధులు నిర్వహిస్తున్నామని కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి మండలంలో నుంచి ఎంతోమంది మహిళలు ప్రజలు వస్తూ ఉంటారని కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉన్నతాధికారులు పాలకులు వెంటనే స్పందించి కార్యాలయానికి మరమ్మతులు చేయించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



**ఆర్థిక అక్షరాస్యతతోనే**

# సరైన ఆర్థిక నిర్ణయాలు..

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తో పాటు పలు శాఖల అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై

మిగతా 2లో

# రైల్వే భద్రతపై జీఎం శ్రీవాత్సవ సమీక్ష..




**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైళ్ళభద్రతా, నిర్వహనను జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సమీక్షించారు. దక్షిణ మధ్య రైల్వే జోనల్ కార్యాలయం రైల్ నిలయం నుండి సోమవారం భద్రతా, సమయపాలన, ప్రయాణీకుల రక్షణ,నిర్దేశిత లక్ష్యాల సాధనకై కృషి వంటి అంశాలపై ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా రైళ్ల కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశంలో ఎజిఎం వివిధ విభాగాలకు చెందిన ప్రధానాధిపతుల తోపాటు గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా తోపాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, నాందేడ్ డివిజన్లకు చెందిన డి ఆర్ ఎం లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాలపై జోన్ వ్యాప్తంగా తగిన భద్రతా చర్యలను నిర్ధారించడంపై ప్రత్యేక దృష్టి సారించి, సమస్యా పరిష్కారానికి నిర్మాణాత్మక, దశలవారీ విధానాన్ని నొక్కిచెప్పారు. ముఖ్యంగా పాయింట్లు, క్రాసింగ్‌లలో భద్రతా డ్రైవ్ లను, తనిఖీలను నిర్వహించడం, అగ్నిమాపక భద్రతకు సంబందించిన ఏర్పాట్లను బలోపేతం చేయడం, పనులు పూర్తయిన తర్వాత ట్రాక్‌ల దగ్గర నిర్మాణ సామగ్రిని తొలగించడం మొదలైన వాటి ప్రాముఖ్యతను ఆయన దృష్టి సారించాలని కోరారు.


మిగతా 2లో

# రైతు శ్రేయస్సే చంద్రబాబు ప్రభుత్వ ధ్యేయం

## సింగేపల్లి “మీ భూమి మీ హక్కు” కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ

**చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనునిత్యం రైతు శ్రేయస్సు, బాగుకోసం పని చేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.**

08





**ఆర్థిక అక్షరాస్యతతోనే**

# సరైన ఆర్థిక నిర్ణయాలు..

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం సాయంత్రం భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు సాధ్యమని, ఈ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు, డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డిఎం) జి.నరేష్ రెడ్డి తెలిపారు.

## తలుపులు తెరవని సచివాలయం




నార్పల మేజర్ న్యూస్ : మండలంలోని మసీద్ కట్ట దగ్గర ఉన్న స్థానిక సచివాలయం ఉదయం 12 గంటల సమయం అవుతున్న సచివాలయ తలపులు తెరవకపోవడముతో ప్రజలు సమస్యలతో తిరిగి తిరిగి అలసిపోతు న్నారు.అధికారులు సమయపాలన పా టించడం లేదు ప్రజల సమస్యలు పట్టడం లేదని తీవ్రమైన విమర్శలు సంభవిస్తు న్నాయి. సంబంధిత పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా హౌసింగ్ మ్యాపింగ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 12 వ తేదీలోపు చేయాలని ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని సచివాలయ సిబ్బంది సర్వే చేయడంలో నిమగ్నమైన మనీ తెలిపారు.

## పనికి తగిన వేతనం ఇవ్వండి!



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్దవడుగూరు గ్రామపంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు జీతాలు పెంచాలని కోరుతూ సోమవారం పంచాయతీ కార్యదర్శి పుష్పావతికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కార్మికులు వీరాంజనేయులు నాగేంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం తమకు కేవలం 6000 రూపాయలు మాత్రమే అందిస్తోందని ప్రస్తుత ధరలలో తమ కుటుంబాలు పోషించుకోవడం ఇబ్బందిగా మారుతోందని అలాగే మరో కూలికి వెళ్ళటానికి కూడా అవకాశం లేకుండా పని భారం ఒత్తిడి పెరుగుతోందని అధికారులు తమ ఇబ్బందులను గుర్తించి వెంటనే కనీస వేతనాలను అందజేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు. మనోహర ఎర్రన్న ఎల్లప్ప, గిరి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన గడ్డపై పూర్వపు విద్యార్థి మమకారం..

### పాఠశాల అభివృద్ధికి భారీ విరాళం

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపుతో పాఠశాల అభివృద్ధికి విద్యాధికారి శ్రీధర్ విరాళం






శెట్టూరు, మేజర్ న్యూస్ : మాకొడి గ్రామానికి చెందిన ఎం నవీన్ కుమార్ ప్రస్తుతం బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడినా, తన ఊరిని, చదువుకున్న బడిని మరువలేదు. పాఠశాల అభివృద్ధి కోసం నవీన్ కుమార్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం రూ. రూ.50,000ల విరాళాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా నగదు రూ.25,000ల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకి అందజేశారు. వస్తు రూపంలో మిగిలిన రూ.25,000లతో పాఠశాలకు అవసరమైన విద్యా సామాగ్రిని త్వరలోనే సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఉండటానికి పునాది వేసింది ఈ పాఠశాలనే. అందుకే నా వంతుగా పాఠశాల అభివృద్ధికి చిన్న సహాయం చేస్తున్నాను అని ఈ సందర్భంగా నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఆదర్శప్రాయమైన విరాళం అందించిన ఎంఈఓ శ్రీధర్ : మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్న శెట్టూరు మండల విద్యాశాఖ అధికారి వి శ్రీధర్ రూ.21,116ల విరాళాన్ని ప్రకటించారు. ఈ నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ మన ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆలోచనలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : పేద, మధ్య తరగతి కుటుంబాలకు అనుకోని అత్యవసర వైద్య పరిస్థితుల్లో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా వరమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సోమవారం ఉదయం రాయదుర్గం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 10 మంది లబ్ధిదారులకు రూ.21.72 లక్షల చెక్కులను అందజేశారు.ఇప్పటి వరకు రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా 265 మంది బాధితులకు మొత్తం రూ.2,12,28,816 ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటను కలిగిస్తోందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రాయదుర్గం నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ కౌన్సిలర్లు గాజుల వెంకటేశులు, సంపత్ కుమారి, బండి భారతి, క్లస్టర్ ఇంఛార్జి తలారి గంగాధర్, బిటి రమేష్, చాంద్, మహబూబ్ బాషా, బొల్లనగుడ్డం గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## సీమమీదుగా కాచిగూడ-తిరుపతి మధ్య ప్రత్యేక రైలు...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, రాయలసీమ జిల్లాల మీదుగా కాచిగూడ-తిరుపతి మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 07511 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 12న గురువారం రాత్రి 10:40 గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10:00 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తోంది.

## నిరుపేదల ఆకలి తీర్చడమే అన్నదాన కార్యక్రమ లక్ష్యం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 121 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ . ఓబులేసు,పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో

# గర్భిణులకు అన్నదానం..




కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు సోమవారం,అమ్మ హెల్పింగ్ హాండ్స్అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతినెల 9న ఆరోగ్యం చెకప్ కోసం వచ్చి గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమాన్న ప్రతినెల 9వ తేదీ చేపట్టవలయునని నిర్ణయించుకోవడం జరిగినది. అందులో భాగంగానే సోమవారం వారికి భోజనాలు ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు. రీ సర్వే డిప్యూటీతహసీల్దార్,దబ్బర ప్రసాద్,డాక్టర్ ఉషారాణి,ఐ సి డి ఎస్. సీడీపీఓ శ్రీదేవి, సిఏస్ డీ టీశాంతకుమారి , విఆర్ఓ కుళ్ళాయి స్వామి,ఆశ వర్కర్స్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది. అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు సంబంధించిన గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిండు గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తేదీ ఆరోగ్య చికిత్స కోసం వచ్చే మహిళలకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నటువంటి అమ్మ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు.. రీసెర్వే డిటి ప్రసాద్ మాట్లాడుతూ అమ్మ స్వచ్ఛంద సంస్థ సభ్యులుచేసే ఈ మంచి కార్యక్రమంలో భాగం పంచుకోవాలనే ఉద్దేశ్యంతో సోమవారం అన్నదాన కార్యక్రమానికి అయ్యే ఖర్చును, నా వ్యక్తిగతంగానేను అందజేయడం జరిగిందని అన్నారు.అలాగే ఇక ముందు కూడా సహాయ సహకారాలు అందచేస్తాను అని తెలియజేచారు ఇందుకు గాను సంస్థ సభ్యులు. సిఐ రాజుకి, రి సర్వే డి టి ప్రసాద్ కి ధన్యవాదాలు తెలపారు . అలాగే గర్భిణీ స్త్రీలు స్వచ్ఛంద సంస్థ సభ్యులకు ప్రత్యేకంగాకృతజ్ఞతలు తెలియ సేశారు.

## బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని పయ్యావుల శ్రీనివాసులుకు ఆహ్వానం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని జిల్లా దేవదాయ శాఖ అధికారి, గవి మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు పయ్యావుల శ్రీనివాసులుకు ఆహ్వానం పలికారు. సహాయ కమిషనర్ సోమవారం అనంతపురంలోని మంత్రి కేశవ్ స్వగృహానికి వెళ్లి తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులును కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. తొలుత గవి మఠం అర్చకులు విరుపాక్షి పయ్యావుల శ్రీనివాసులుకు స్వామి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామితో కలిసి ఆయనను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ నెల ఫిబ్రవరి 21వ తేదీ శనివారం నుంచి ఫిబ్రవరి నెల 28వ తేదీ శనివారం వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. గవి మఠం బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రథోత్సవాన్ని విజయవంతం చేయాలని పయ్యావుల శ్రీనివాసులు ఆకాంక్షించారు.

## " రైల్వే భద్రతపై జీఎం శ్రీవాత్సవ సమీక్ష.."

(మొదటి పేజీ తరువాయి)

రైళ్లలోపల, రైల్వే ప్రాంగణంలో ధూమపానం, మద్యపానాన్ని ఖచ్చితంగా నిరోధించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రయాణీకుల భద్రత, క్రమశిక్షణను నిర్ధారించడానికి ఆర్‌పిఎఫ్, ఆన్‌బోర్డ్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. రైల్వే ప్రాంగ ణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి పరికరాల నిర్వహణ, క్రమం తప్పకుండా తనిఖీలు మొదలైన భద్రతా జాగ్రత్తలను సమీక్షించారు. స్టేషన్లు, గూడ్స్ షెడ్లు, నాన్-ఇంటర్‌లాక్ట్ లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద సిసిటివి కెమెరాల ఏర్పాటును కూడా ఆయన పరిశీలిం చారు. పశువులు రైలు కింద పడి చనిపోయే సంఘటనలను నివారించడానికి జోన్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో జరుగుతున్న రైలుపట్టాల వెంబడి కంచె నిర్మాణ పనుల స్థితిని జనరల్ మేనేజర్ సమీక్షించారు.సంబంధిత పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డివిజన్లకు సూచించారు.

## ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు...

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ సతీష్ కుమార్, ఇంచార్జ్ డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి, నరసయ్య, అటవీ శాఖ అధికారి చక్రపాణి,డ్వామా పిడి విజయప్రసాద్, డిపిఓ సమత, జిల్లా అధికారుల పాల్గొన్నారు

# నెలగొండ గ్రామంలో వైకాపా గ్రామ కమిటీ ఏర్పాటు

గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ : గుంతకల్ మండలం నెలగొండ గ్రామంలో వైకాపా గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయిలో గ్రామ కమిటీని గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో గ్రామ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తో పాటు అనుబంధ సంఘాలు కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేస్తూ గ్రామ అధ్యక్షుడుగా డి. చాముండి, మహిళా గ్రామ అధ్యక్షురాలుగా నా. నాగలక్ష్మమ్మ, తోపాటు గ్రామంలో 180 మంది కార్యవర్గ సభ్యులతో పూర్తిస్థాయిలో గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ సంబంధించిన పత్రాలను గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ని కలిసి అందజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు +. కిష్టప్ప, జయరామిరెడ్డి, తిరుపాలు, గ్రామ ఉపాధ్యక్షుడు గోవిందు, బిసి సెల్ మండల అధ్యక్షులు అశోక్, నా సెల్ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు,ం.సుంకన్న, పోలింగ్ బూత్ మండల ఉపాధ్యక్షుడు ఆది, కావలి కదిరప్ప, రామలింగ, తలారి ప్రసాద్, అడవి రామంజి, ఎ సెల్ నాయకులు నరసప్ప ,పలకల రామాంజి, పలకల అంజి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది... సాకే శైలజనాథ్



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన చిన్న ఓబులేష్ కుటుంబాన్ని, అలాగే కమలాపురం గ్రామానికి చెందిన చిదంబర రెడ్డి కుటుంబాన్ని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబాల్లో చోటు చేసుకున్న విషాద ఘటన ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు అధైర్యపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై. నారాయణ రెడ్డి, గార్లదిన్నె మండల అధ్యక్షులు ఎక్కులూరి ఎల్లారెడ్డి, ముకుందాపురం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కమలాపురం గ్రామ నాయకులు పాల్గొని కుటుంబాలకు తమ సంఘీభావాన్ని తెలిపారు

## గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పీ బీ లలిత బాధ్యతల స్వీకరణ



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గా పీ బీ లలిత సోమవారం బాధ్యతలను స్వీకరించారు. కడప ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆమెకు గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గా పదోన్నతి లభించింది. ఈ నేపథ్యంలో ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గ్రేడ్ 2 నర్సింగ్ సూపరిం టెండెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆమె సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఆమెను నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆమెకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మల బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు ఆర్పీ పద్మ, లలిత తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ శిక్షణ పూర్తి చేసిన ఉపాధ్యాయులు..



హిందూపురం రూరల్ మేజర్ న్యూస్: హిందూ పురం బాలాజీ జూనియర్ కాలేజీలో స్కౌట్స్ శిక్షణ పూర్తి చేసిన ఉపాధ్యాయ లు బూసా జయకృష్ణ , రవిశంకర్ భారత్ స్కౌట్స్ గైడ్స్ శిక్షణలో ప్రవేశ్ కోర్స్ ను విజయవంతం గా పూర్తి చేశారు. వరల్డ్ స్కౌట్స్ గైడ్స్ సభ్యత్వం పొందిన లేపాక్షి మండల ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లో దేశభక్తి మరియు నైతిక విలువలు మానవతా విలువలు ప్రాథమిక స్థాయి నుంచి పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో శిక్షకులు ఫణి భూషణ్, మండల విద్యాధికారి కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని పిలుపు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అమెరికా, యూరప్ తో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందం రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్ నాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద ఈ నెల 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన గోడ పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రతినిధులు మాట్లాడుతూ.. కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు అన్ని పథకాలు అమలు అయ్యేలాగా, అన్నదాత సుఖీభవ, నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని, పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని కార్మిక కర్షక ఉద్యోగ సంఘాల నాయకులు కార్మికులు, రైతులు, కూలీలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్ధప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మురళి, విడపనకల్లు మండల నాయకులు తిమ్మయ్య, వజ్రకరూర్ నాయకులు గౌరయ్య, సంజప్ప, హమాలి యూనియన్ నాయకులు ఎం. గోవిందు, నాగేంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

## జడ్పీ హై స్కూళ్లలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



గార్లదిన్నె మేజర్ న్యూస్ : గత అక్టోబర్ నెలలో కంటి పరీక్షలు నిర్వహించిన విద్యార్థులకు ఈరోజు జడ్పీ హై స్కూల్ ఎర్రగుంట్లలో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ హనీషా ఆధ్వర్యంలో సజావుగా నిర్వహించారు. అలాగే జడ్పీ హై స్కూల్ కోప్పలకొండ, కృష్ణాపురం పాఠశాలల విద్యార్థులకు కూడా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమం ద్వారా మొత్తం 26 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. మిగిలిన పాఠశాలల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీని తదుపరి దశలో చేపట్టనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చూపు సమస్యలను తొలిదశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం వల్ల వారి విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరయ్య, కంటి పరీక్షల అధికారి హరిప్రసాద్, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ మనిమాల, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సంఘాల మహిళల అభివృద్ధే ప్రధాన ధ్యేయం ఏపిఎం ఆంజనేయులు







కనేకల్, మేజర్ న్యూస్ : పొదుపు సంఘాల మహిళలు సక్రమంగా లోన్లు పొంది వాటిని అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని పొదుపు సంఘాల మహిళలకు ఏపిఎం ఆంజనేయులు సూచించారు. మండలంలోని ప్రీతి మండల సమాఖ్యలో 7వ తేదీ మరియు 9వ తేదీ రెండు రోజులు సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ ట్రైనింగ్లో స్త్రీనిధి ద్వారా లోన్ 40 వేల రూపాయలు పొందిన సభ్యురాళ్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్ప్రైజెస్ లబ్ధిదారులకు కూడా శిక్షణ కార్యక్రమం కొనసాగించడం జరిగింది. మండల సమాఖ్యలో రెండు రోజులు పాల్గొన్న లబ్ధిదారులకు సీడ్ క్యాపిటల్ లోన్ తో పాటు అదనంగా మరికొంత లోను 75 వేల రూపాయలు లేదా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 35% సబ్సిడీతో కొనసాగుతున్న పథకాలను ఏపిఎం మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. ఈ ట్రైనింగ్లో మండలంలోని అన్ని గ్రామాల నుండి సభ్యులు పాల్గొన్నారు. సక్రమంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న లబ్ధిదారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని లోన్ పొందిన వెంటనే సద్వినియోగం చేసుకుని ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఇందులో డిఆర్పీ, సి ఆర్ పి పాల్గొని పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోవిందు, తిమ్మారెడ్డి, హొన్నూరుస్వామి, తిప్పేస్వామి, చంద్రశేఖర్, ఎర్రిస్వామిలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు వనజమ్మ, కార్యదర్శి నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

### లింగ రూపంలో ఉన్న పరమశివునికి అన్నాభిషేకం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని బూదగవి రామలింగేశ్వర ఆలయంలో అర్చకులు బసవరాజు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. మాఘమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకొని అర్చకులు బసవరాజు లింగ రూపంలో ఉన్న పరమశివునికి అన్నభిషేకం నిర్వహించారు. అంతకుముందు మహా శివునికి రుద్రాభిషేకం, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చత్ర గుడి చిరంజీవి, కమిటీ సభ్యులు మహేంద్ర గౌడ్, చత్ర గుడి సుధాకర్, శివ స్వాములు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందిపై పని భారం...

### ఒత్తిడి చాలు లేక తనువు చాలిస్తున్న ఉద్యోగులు..
### మునిసిపల్ కార్యాలయం ఎదుట కొవ్వొత్తులతో నివాళులు..




అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని వివిధ సచివాలయ ఉద్యోగులు తమపై ఉన్న పని భారంతో ఒత్తిడిని తాళలేక తనువులు చాలిస్తున్నారని.. సచివాలయ సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గించాలని పలువురు సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట రాష్ట్రంలో ఇప్పటికే మరణించిన పలువురు సచివాలయ ఉద్యోగుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ప్రభుత్వం ప్రజలకు స్థానికంగానే పాలన అందించేందుకు తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలో ఎంతో మంచి సేవలు అందిస్తున్న సచివాలయ ఉద్యోగులపై విపరీతమైన ఒత్తిడి పెంచడం వల్ల అనేకమంది ఉద్యోగులు అకాల మరణం చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నటువంటి నాయకులు ఆశ భవాని వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నారప్ప, వీరనారప్ప, డి సుధాకర్, వరప్రసాద్ వి.లక్ష్మీనారాయణ., ముత్యాల రాజ్, మల్లికార్జున, సిరాల చంద్ర, రామకృష్ణ ,ముత్యాలు, మల్లన్న, శివశంకర్, జైనాబు, లక్ష్మీ కాంత్, మంజునాథ్,, నరేష్, కనకదుర్గ, వినయ్, సందీప్, కళావతి, మౌలాలమ్మ, కిషోర్ కుమార్, హనుమంతు, నారాయణస్వామి, ఇస్మాయిల్, మృదుల, ధను, బ్రహ్మయ్య, నరేష్, ఆదినారాయణ, శంకర్ రెడ్డి, శ్రీనాథ్, హారతి, సమీనా, విమల, గురు ప్రసాద్, ఎర్రపరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## జేఎన్టీయూఏలో
# కియా ఇండియా ప్రాంగణ నియామకాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో సోమవారం కియా ఇండియా వారి బృందం ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. డిశంబర్ - 2025 నెలలో ఆన్ లైన్ వ రాత పరిక్ష లో ఉత్తీర్ణత సాధించిన వారికి మౌఖిక పరీక్ష నిర్వహించి, ఇద్దరు విద్యార్థులను మూడు నెలల ఇంటెన్షిప్ కు ఎంపిక చేశారు. విద్యార్థుల యొక్క ప్రతిభను బట్టి ఇంటెన్షిప్ తరువాత ప్రీ- ప్లేస్ మెంట్ ఆఫర్స్ ఇస్తామని కియా ప్రతినిధులు చెప్పారని కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి ఆచార్య వి.బి.చిత్ర తెలిపారు. కార్యక్రమంలో కియా ముఖ్య ప్రతినిధి హాంగ్ సంగ్ పార్క్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, డాక్టర్ జే. శ్రీనివాసులు (అసోసియేట్ ప్రొఫిసర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య, ఓ ఎస్ డి ఆచార్య ఆచార్య ఎన్. దేవన్న, డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రియల్, ప్లేస్ మెంట్ ఆచార్య ఎస్. వసుంధర, ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## రైతు కుటుంబాలకు అండగా టకాయ్ కీలకపాత్ర..
### గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు




అనంతపురం మేజర్ న్యూస్ : రైతు కుటుంబాలకు అండగా టకాయ్ కీలకపాత్ర పోషిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేం నిర్వహించిన ప్రీ-లాంచ్ సర్వేలో 77 శాతం మంది వరి రైతులు వేగవంతమైన తెగుళ్ల నియంత్రణ, సుదీర్ఘ కాలం పాటు ఉండే ప్రభావం, మెరుగైన పంట ఆరోగ్యాన్ని కోరుకుంటున్నట్లు వెల్లడైందన్నారు. అందుకే జపాన్ కు చెందిన ఐ ఎస్ కె సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకొని భారతీయ రైతుల కోసం టకాట్ను అందుబాటులోకి తెస్తున్నామని, సైక్లాప్రిన్ సాంకేతికతతో పనిచేసే ఇది, పురుగులు ఆహారం తీసుకోకుండా తక్షణమే అడ్డుకోవడంతో పాటు సుదీర్ఘ కాలం పాటు తెగుళ్లను అదుపులో ఉంచుతుందన్నారు. ఈ విధానం తెగుళ్ల ఉధృతిని తగ్గించి, రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంలో, స్థిరమైన, నాణ్యమైన అధిక దిగుబడులను సాధించడంలో సహాయపడుతుంది. ఇప్పటికే మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ, చెరకు పంటల్లో కూడా దీని వినియోగానికి అనుమతులు రాబోతున్న నేపథ్యంలో, మారుతున్న వ్యవసాయ పరిస్థితుల్లో ఉత్పాదకతను పెంచడానికి దోహదపడుతుందన్నారు.

# ఏమిటి కోటేశ్వరరావు కథ..?

▸▸ మొదటి పేజీ తరువాయి

లేకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించి వాటిని పూర్తిగా తప్పుదోవ పట్టించారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీని ద్వారా పెద్ద ఎత్తున భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయని విమర్శలు ఉన్నాయి. టెక్నికల్ సిబ్బంది కోటేశ్వరరావు కనుసన్నలలో మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టారని అతనికి టెక్నికల్ సెక్షన్లో పనిచేస్తున్న సిబ్బందికి ఏమిటి సంబంధం అనే అంశం ప్రధానంగా వినిపిస్తోంది. దీంతో టెక్నికల్ సెక్షన్‌తో పాటుగా కోటేశ్వరరావు పై సమగ్ర విచారణ చేస్తే ఈ మొత్తం వ్యవహారం బయటికి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. దొంగ బిల్లులు చేసుకుంటూ ఏకంగా రూ.లక్షలకు లక్షలు డబ్బులు చేతులు మారాయని విమర్శిస్తు న్నారు. ప్రధానంగా విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయానికి సంబంధించిన స్టోర్స్‌లో వేస్టేజ్ మెటీరియల్సు గుట్టు చప్పుడు కాకుండా బయటికి తరలించేసారని దాని ద్వారా భారీ మొత్తంలో డబ్బులు మూటగట్టుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించి సమగ్ర విచారణ చేస్తే పూర్తిస్థాయిలో నిజా నిజాలు బయటపడతాయని అంటున్నారు.. మరో కథనంలో ముందుకు తీసుకొస్తుంది..





# ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా.. భవనారి వెంకటేష్ బాబు

**-అనుభవం ఉన్న భవనారి వెంకటేష్ బాబు సేవలు ఏపీ ఎన్జీవో సంఘానికి అవసరం... కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్**

అనంతపురం, మేజర్ న్యూస్ : 20 సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఏపీఎన్జీవో కార్యవర్గం నందు జాయింట్ సెక్రటరీగా,ఉపాధ్యక్షులుగా అసోసియేట్ ప్రెసిడెంట్ గా ప్రస్తుతం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఆరు పర్యాయాలు ఏపీ ఎన్జీజివో సంఘంలో సేవలు అందిస్తున్నారు. కామ్రేడ్ అశోక్ బాబు గారి వద్ద ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా 2013 నుండి 2018 వరకు పనిచేశారు . తదుపరి కామ్రేడ్ అశోక్ బాబు గారు స్వచ్ఛంద పదవీ విరమణ చేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీగా వెళ్లడంతో తదుపరి 2018 నందు కడపలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నందు ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనారు. నాటినుండి నేటి వరకు 4 వ సారి సెప్టెంబర్ 2025 నందు జరిగిన ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికై కొనసాగుతున్నారు. ఏపీఎన్జీ జీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అలపర్తి విద్యాసాగర్ తో 20 సంవత్సరాలుగా అనుబంధం ఉన్నది. గత ఏపీ ఎన్జీవో రాష్ట్ర నాయకత్వాలతో కూడా కలిసి పనిచేసిన అనుభవం ఉన్నది.ఏపీ ఎన్జీవో సంఘంలో నిరంతరం సేవలందిస్తున్న కామ్రేడ్ భవనారి వెంకటేష్ బాబు ను అలపర్తి విద్యాసాగర్ అనంతపురం జిల్లా నుండి ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించారు. ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారం కోసం ఎంతో నిబద్ధతతో పని పనిచేస్తున్న నాయకుడు అన్నారు. అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీ జీవో అధ్యక్షులు మాధవ్ , కార్యదర్శి రవికుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లాలోని 10 తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు సహకరించినారు. ఏకగ్రీవంగా జరిగిన రాష్ట్ర సంఘ ఎన్నికలలో కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ వారి దీర్ఘకాల సేవలు, అనుభవం, నాయకత్వ లక్షణాలు సంఘానికి మరింత బలం చేకూరుస్తాయని తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ లో పలు సమస్యలపై వాటి పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడని కొనియాడారు. నూతనంగా ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన భవనారి వెంకటేష్ బాబు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన అలపర్తి విద్యాసాగర్ గారికి రుణపడి ఉంటానని వారి ఆదేశాల మేరకు నిబద్ధతతో నిజాయితీతో విధులను నిర్వర్తిస్తానని తెలియజేశారు . సహకరించిన డివి రమణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు ఉద్యోగులు అధికారులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన ఏపీ ఎన్జీ జీవో అనంతపురం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి వారి కార్యవర్గ సభ్యులకు మరియు తాలుకాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులకు, సంఘం యొక్క ప్రతి ఒక్క ఉద్యోగికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




# స్త్రీ శిశు సంక్షేమ శాఖలో అవినీతి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి..

**-వ్యక్తిగతంగా విచారణ చేస్తాం జాయింట్ కలెక్టర్**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిధి లోనీ మహిళా శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి, నిధుల దుర్వినియోగం, అధికార దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ శ్రీ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సక్షశీ నిధులను హనుమాన్ ట్రేడర్ పేరుతో అధికార దుర్వినియోగం చేశారన్నారు. సాక్ష్యం అంగన్వాడి పైలెట్ ప్రాజెక్టును సత్య సాయి జిల్లాకు కేటాయిస్తే జిల్లా పీడీ ప్రమీల హనుమాన్ ఎంటర్ప్రైజెస్ ” పేరును తమ స్వప్రయోజనాల కోసం వాడుకుంటూ, జాయింట్ కలెక్టర్ పేరునే ఉపయోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వినయ్ కుమార్ తో పాటు టీడీపీ నాయకులు పిర్యాదు చేశారు.

**సాక్ష్యం అంగన్వాడీ పైలట్ ప్రాజెక్టులో నలభై రెండు లక్షల దోపిడీ:** అంగన్వాడీ పైలట్ ప్రాజెక్టు కింద ముప్పై ఆరు లక్షల రూపాయలు, కాస్మెటిక్ పేరుతో ఆరు లక్షల రూపాయలు కలిపి మొత్తం నలభై రెండు లక్షల రూపాయల నిధుల్లో భారీ ఎత్తున దోపిడీ జరిగిందని వారు ఆరోపించారు. నాసిరకం స్టీల్ సామగ్రి కొనుగోలు చేసి దాదాపు ఇరవై లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసినట్లు తెలిపారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అర్హతలు, అనుభవ ధ్రువపత్రాలపై అనుమానాలు ఉన్నాయని, స్టేషనరీ పేరుతో సరఫరా చేసిన కంప్యూటర్లు, టేబుళ్లు, ఫ్యాన్లు నెల రోజులలోపే పాడైపోయినట్లు సమాచారం ఉందన్నారు. ఇది నాసిరకం సరఫరా మరియు నిధుల దుర్వినియోగానికి నిదర్శనమన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల తమ అక్రమాలకు సహకరించని అధికారులపై ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని, ఒక ప్రాజెక్టు అధికారిని బదిలీ చేయించడం, దళిత వర్గానికి చెందిన జిల్లా స్థాయి సమన్వయకర్తను అక్రమంగా ఉద్యోగం నుంచి తొలగించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని బాధితులు తమకు తెలిపినట్లు వినయ్ కుమార్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఎటువంటి రాజకీయ లేదా వ్యక్తిగత ప్రభావాలకు లోనుకాకుండా తాము స్వయంగా, వ్యక్తిగతంగా విచారణ నిర్వహిస్తామని హామీ ఇచ్చారని వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు రాచర్ల నారాయణస్వామి, సాకే హరి, యస్సి జనసంఘం అశోక్ బాబు తో పాటు పుట్టపర్తి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**అంగన్వాడీ కేంద్రాల్లో స్టేషనరీ గోల్మాల్ :** అంగన్వాడీ కేంద్రాలకు సంవత్సరానికి నాలుగు క్వార్టర్ల స్టేషనరీ సరఫరా జరగాల్సి ఉండగా, వాస్తవంగా రెండు క్వార్టర్లు కూడా పూర్తిగా అందడం లేదని తెలిపారు. సరఫరా చేసిన సామగ్రి నాసిరకం నాణ్యతతో ఉండి, స్టేషనరీ పేరుతో కోట్ల రూపాయల నిధులు గోల్మాల్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఒక్కొక్కటి ఐదు వేల రూపాయల విలువ కూడా చేయని పోస్టర్లకు లక్ష యాభై వేల రూపాయల చొప్పున బిల్లులు తయారు చేసి, పన్నుల బిల్లులు లేకుండానే నిధులు డ్రా చేసినట్లు సమాచారం ఉందన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : వైద్యాధికారి ప్రియాంక



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : చిన్నతనంలోనే మహిళలకు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వైద్యాధికారి ప్రియాంక పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తాభారత్ 100 రోజుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైద్యాధికారి ప్రియాంక పాల్గొని అనంతరం మాట్లాడుతూ చిన్న వయసులోనే మహిళా చిన్నారులకు బాల్య వివాహాలు చేస్తే, అనారోగ్య సమస్యలు పుట్టిన పిల్లలు అనారోగ్యంగా పుడతారని వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళలకు 18 నుండి 21 సంవత్సరాల తర్వాత మహిళలకు వివాహాలు చేయాలని, అలాగే బాల్య వివాహాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేశారు ఎవరైనా 18 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వివాహం చేస్తే వారి తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, సిహెచ్ఓ పద్మావతి పి హెచ్ ఎన్ సరోజమ్మ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో కదిరి విద్యార్థులు విజయభేరి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో శ్రీరాములు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కదిరి విద్యార్థులు విజయభేరి మోగించారు. వారిలో అబ్బాయిల బ్రౌన్ బెల్ట్ 9 సంవత్సరాల కటాస్ విభాగంలో అసద్ గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే అమ్మాయిల బ్రౌన్ బెల్ట్ 12 సంవత్సరాల కటాస్ విభాగంలో భవిష్య గోల్డ్ మెడల్ సాధించింది. బ్రౌన్ బెల్ట్ 7 సంవత్సరాల విభాగంలో ప్రేక్ష గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే ఎల్లో ఆరెంజ్ బెల్ట్స్ 13 సంవత్సరాల విభాగంలో లక్ష్మీ ప్రసన్న,భవ్యశ్రీ గోల్డ్ మెడల్ సాదించారు. గెలిచిన విద్యార్థులకు సినీనటుడు భాను చందర్ చేతుల మీదు గాధ్రువీకరణ పత్రాలు, మెడల్స్ ని అందుకొన్నారు. సినీనటుడు భానుచందర్ ను మాస్టర్ అక్బర్ అలీని శాలువా కప్పి, మెమెంటో ను అందజేసి సన్మానించారు.

## చలో సేవా ఘడ్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : ఈనెల 13, 14,15 తేదీల్లో గుత్తి మండలంలోని సేవా ఘడ్ లో నిర్వహించే సేవాలాల్ మహారాజ్ ఉత్సవాల సందర్భంగా చలో సేవా ఘడ్ పోస్టర్లను సోమవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా నాయకులు ఆవిష్కరింప చేశారు. సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని గిరిజన సోదరులు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కందికుంట ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రే నాయక్, ఫైనల్ కార్పొరేషన్ బి కాలే నాయక్, కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు బి. రాంప్రసాద్ నాయక్, విద్యార్థి నాయకుడు సుధీర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రవి నాయక్ ,ఉద్యోగస్తుల అధ్యక్షుడు మూడే రవి నాయక్, రమేష్ నాయక్ ,జయ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రమిత అసంక్ర మిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించండి

**– జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కే సురేష్ బాబు**



నల్లమాడ, మేజర్ న్యూస్ : సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సురేష్ బాబు పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెమనకుంటపల్లి తాండలో ఏర్పాటు చేసిన సంచార వైద్య సేవలు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ సిబ్బంది వయోజనులందరికీ అసంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించి అందరికీ అవసరమైన పరీక్షలు నిర్వహించి సరిపడు మందులు అందించాలని సూచించారు. అదేవిధంగా క్రమం తప్పకుండా వయోజ నులందరూ అవసర మైన పరీక్షలన్నీ క్రమం తప్పకుండా ప్రతి నెల సంచార వైద్య సేవలు బృందం వద్ద చేయించుకోవాలని సూచించారు. అనంతరం సంబంధిత సిబ్బంది 100 శాతం టీకాల గర్భవతుల సేవలు లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్ దీప్తి, ఎపిడిమాలజిస్ట్ బాలాజీ నాయక్, సి హెచ్ ఓ లు వన్నప్ప, రామాంజనేయులు, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం ప్రమీల, ఆశా కార్యకర్తలు, సంచార వైద్య సిబ్బంది బృందం పాల్గొన్నారు.

## బాల్య వివాహ విముక్తి రథంను ప్రారంభించిన ఆర్డీఓ, డీఎస్పీ



కదిరి, మేజర్ న్యూస్ : సమత స్వచ్ఛంద సంస్థ బాల్య వివాహాలపై విస్తృతంగా అవగాహన కల్పించడానికి రూపొందించిన బాల్య వివాహ విముక్తి ప్రచార రథం ను సోమవారం కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి వి వి ఎస్ శర్మ, డి ఎస్ పి శివ నారాయణ స్వామి, కదిరి సిడిపిఓ రాధిక స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద జెండాఊపి ప్రారంభించారు. ఆర్డీవో వివిఎస్ శర్మ మాట్లాడుతూ బాలికలు అభివృద్ధి చెందడానికి విద్య, వైద్యం, వసతులు అన్ని కల్పిస్తూ ప్రభుత్వం ఎన్ని పథకాలు తీసుకొస్తున్నా బాల్య వివాహాలు ఇంకా జరగడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం 2030 నాటికి బాల్యవివాహాలు లేని భారతదేశాన్ని చేయాలని ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి బాల్యవివాహాన్ని మనం కోవాల్సి ఉందని, అంతే కాకుండా తల్లిదండ్రులు, ప్రజల లో, విద్యావేత్తలలో స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. .అందులో భాగంగా సమత స్వచ్ఛంద సంస్థ వారు బాల్య వివాహాల నివారణ కోసం గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించడానికి ప్రచార రథాన్ని రూపొందించడం సంతోషదాయకమన్నారు. డీఎస్పీ శివనారాయణస్వామి మాట్లాడుతూ బాల్య వివాహాలు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తరతరాల పేదరికానికి దారితీయవచ్చు. బాల్య వివాహం పిల్లల హక్కులను దెబ్బతీస్తుంది మరియు వారిని హింస, దోపిడీ, దుర్వినియోగానికి గురి చేస్తుంది. బాల్య వివాహం చేసుకొని బాలికతో సంసారం చేస్తే బాలికపై అత్యాచారం జరిగినందుకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం మరియు పాక్సో చట్టం ప్రకారం కూడా వారిని శిక్షించే అవకాశం ఉంది అని తెలిపారు. కదిరి సిడిపిఓ రాధిక మాట్లాడుతూ బాల్య వివాహం చేస్తే గర్భధారణ, ప్రసవ సమయంలో వచ్చే సమస్యల వల్ల ఆమె మరణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బాల్య వివాహాలను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కిషోరీ వికాసం పథకం ద్వారా వారికి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిషోరీ బాలిక గ్రూపులను కూడా ఏర్పాటు చేసి వారికి నైపుణ్యాలను అందించి, వారి ద్వారా బాల్య వివాహాలను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఈ ప్రచార రథం ద్వారా పురోహితులకు, మౌలానాలు, ఖాజీలు, చర్చి పాస్టర్లకు, పెళ్లికి క్యాటరింగ్ చేసేవారికి, టైలర్లకు, తల్లిదండ్రులకు, ప్రజలకు, డ్వాక్రా సంఘాల సభ్యులకు, గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు, యువతి యువకులకు, పట్టణాలలోని ప్రధాన కూడళ్లలో, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, సినిమా థియేటర్ల దగ్గర బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలు, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం విధించే శిక్షల గురించి విస్తృతమైన అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ కళావతి పాల్గొన్నారు.

## పట్టు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**-పట్టు రైతులకు యాంత్రిక పనిముట్లు, రోగ నిరోధక మందుల పంపిణీ కార్యక్రమం**
**- హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



మడకశిర,మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వ పాలనలో పట్టు రైతులకు సబ్సిడీతో కూడిన వ్యవసాయ పరికరాలను అదేవిధంగా రోగ నిరోధక మందుల పంపిణీ ద్వారా పట్టు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొచ్చామని సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం పట్టు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,, గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం పాలనలో పట్టు పరిశ్రమను నిర్వీర్యం చేసి రైతులకు రీలర్లకు రావలసిన బకాయిలను చెల్లించకుండా వదిలి వేయడం జరిగిందన్నారు. దీని వల్ల పట్టు రైతులు, రీలర్లు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మడకశిర మండలం గుండుమల గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు పట్టు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోవడంతో పాటు, అసెంబ్లీ సమావేశంలో పట్టు పరిశ్రమలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించడంతో సంబంధిత మంత్రులు స్పందించి గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన కార్యక్రమాలను మళ్లీ ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే జనరల్ రైతులకు 50% సబ్సిడీతో మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు 90% సబ్సిడీతో యంత్ర పరికరాలైన పవర్ స్ప్రేయర్ మరియు బ్రష్ కట్టర్ అందిస్తున్నారన్నారు. జనరల్ రైతులకు 75% సబ్సిడీతో మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీతో రోగ నిరోధక మందులు అందిస్తున్నారని వీటితోపాటు పట్టుపురుగుల షెడ్డు నిర్మించుకోవడానికి జనరల్ రైతులకు 75 శాతం సబ్సిడీ మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు 90% సబ్సిడీ అందివ్వడం జరుగుతోందన్నారు. కావున అవసరమున్న పట్టు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు, మరియు పట్టు పరిశ్రమ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆలయాలకు ఆభరణాలతో జాగ్రత్తగా వెళ్ళండి..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, ఆభరణాలు ధరించే మహిళలు ఆలయాలకు జాగ్రత్తగా వెళ్లాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు దేవాలయాలలో పూజలు పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉన్నందున, భక్తులు అందులో మహిళలు తమ పిల్లలను, వస్తువులను జాగ్రత్తగా ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేవాలయాల సమీపంలో దొంగలు సంచరించే అవకాశం ఉన్నందున దేవాలయం కమిటీలు సూచించిన మార్గాలలో క్యూ పద్ధతిలో వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలన్నారు. ప్రైవేటు ఆధీనంలో ఉన్న దేవాలయాలకు సంబంధించిన ధర్మకర్తలు, గ్రామస్తులు పోలీసుల సహకారం తీసుకొని క్యూలైన్లు ఏర్పాటు చేసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు భక్తులకు మైక్ ద్వారా సూచనలు చేయాలన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు విద్యార్థుల సహకారం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించడానికి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సహకారం ఎంతో ఉందని ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయాల కార్యదర్శులు, విద్యార్థులకు ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీడుపల్లి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్న్షిఫ్ నిర్వహిస్తున్న పలువురు విద్యార్థులతో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వారి ద్వారా చేయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం జగరాజు పల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అంతకుమునుపు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వయోజన అక్షరాస్యత పై కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు చదువు రాని వయోజనులకు డ్వాక్రా సంఘాలలోని చదువుకున్న మహిళలను వాలంటీర్లుగా నియమించి నూరు శాతం అక్షరాస్యతను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వేసవి ఆసన్నమవు తున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలోనూ నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని , 15 రోజులకు ఒకసారి గ్రామంలోని ట్యాంకులను శుభ్రం చేయాలని, ఇంటి పన్నులు ఈ నెలాఖరికి 80 / శాతం మార్చి నెలకి 100% వసూలు చేయాలని ఫిబ్రవరి 4 నాటికి 39 శాతం వసూలు చేయగలిగారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఓ ,ఆర్ డి ఇందిరా బాల, మండలంలోని 12 గ్రామ సచివాలయాల కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డబ్బు చెల్లింపుల్లో మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**- ఆత్మకూరులో మన డబ్బులు**
**-మన లెక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలకు సంబంధించిన డబ్బుల చెల్లింపులో అప్రమత్తంగా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలం కేంద్రంలో జరిగిన మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు అధికారులు, మహిళా సంఘాల సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. జెండర్ రీసోర్స్ సెంటర్ ను ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. ఆ తర్వాత మండలంలోని 874సంఘాల్లోని 5165మంది సభ్యులకు మంజూరైన రూ.44.80కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వంటింటికే పరిమితమైన మహిళలు స్వయం ఉపాధి సాధించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చారన్నారు. అయితే మహిళా సభ్యులు తీసుకున్న ఋణాలు చెల్లిస్తున్నప్పటికీ కొంత మంది యానిమేటర్లు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలా అనంతపురం రూరల్ మండలంలోని 5సంఘాలకు సంబంధించి 50లక్షలు, చెన్నేకొత్తపల్లిలో 32లక్షల వరకు మోసం జరిగిందన్నారు. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. మన డబ్బులు-మన లెక్కలు యాప్ ద్వారా ఎంత రుణం తీసుకున్నాం.. ఎంత చెల్లిస్తున్నాం.. ఇంకా ఎంత చెల్లించాలి.. వంటి వాటి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. చదువు రాని మహిళలు ఇంట్లో తమ పిల్లలకు చూపించి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ యాప్ ద్వారా మోసాలకు ఆస్కారం ఉండదన్నారు. జెండర్ రీసోర్స్ సెంటర్లను కూడా ప్రారంభించామని... ఇది సభ్యులు తమ సమస్యలను చెప్పుకునేందుకు వేదికగా ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు మంత్రి సవితమ్మ చేయూత

**2, 4వ వార్డులలో తోపుడు బండ్లు అందజేత**




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం వ్యాప్తంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తూ వారిని ఆదుకుంటున్నారు. అందుకుగాను గోరంట్ల పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న రెండో వార్డుకు చెందిన కృష్ణవేణి రమణప్ప 4వార్డులో మజ్జిగ అమ్ముకునే సుమియాకు తోపుడు బండ్లను తెదేపా మైనార్టీ నాయకులు ఎరుకుల సంఘ నాయకులు ద్వారా అందచేశారు. మంత్రి సవితమ్మ గతంలో గాంధీ సర్కిల్లో పండ్ల వ్యాపారం చేసుకుంటున్న ఇద్దరిని మాట్లాడి రోడ్డు సైడ్ పండ్ల వ్యాపారం చేసుకుంటున్న ఇరువురి మాట్లాడిస్తూ వాళ్ళ సమస్యను అడిగి తెలుసుకొని వెంటనే తోపుడు బండ్లు అందజేశారు. దీంతో నిరుపేదలకు కొండంత ధైర్యంగా నేనున్నానంటూ భరోసా కల్పించినందుకు వారు మంత్రి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సమియా కూడా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన గోరంట్ల పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎరుకుల కుల నాయకులు, ఎస్సీ, ఎస్సి విజిలెన్స్ మౌంటెన్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్ అలాగే మైనార్టీ నాయకులు ఉమర్ ఖాన్, అజుముతుల్లా, నబిరసూల్ ఆధ్వర్యంలో తోపుడు బండి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు పీవీ చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల గంగాధర్, టౌన్ కన్వీనర్ సాకే నరసింహులు, వన్నప్ప, కుల్లాయప్ప, శంకర, నాగరాజు, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్ట్

**తాడిమర్రి మేజర్ న్యూస్:** తాడిమర్రి మండలంలోని దాడితోట గ్రామ శివారులో సోమవారం సాయంత్రం పోలీసులు జూదరులపై దాడులు నిర్వహించారు. గంగమ్మ గుడి ఆవరణంలో జూదం ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న సీఐ సునీతమ్మ, పట్నం ఎస్సై హర్షత్ ఆధ్వర్యంలో పోలీస్ బృందం ఆకస్మిక దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో 4 జూదరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి రూ.21,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం..



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ డ్వామా అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు, ఆర్‌అబి శాఖ ఇంజనీర్లు మరియు నేషనల్ హైవే ఇంజనీర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అధికారులతో చర్చించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న సమస్యలపై ఆయన అధికారులను ఆరా తీశారు. వచ్చే వేసవిలో నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

# ఆర్డిటికు ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ హామీ నిలబెట్టుకోవాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్డిటికి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ ను కేంద్రంతో మాట్లాడి.. చేయిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం .. ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని ఆర్డిటి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ సాకే అరి మాట్లాడుతూ.. ఆర్డిటి పరిరక్షణ కోసం గతంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ఆర్డిటి లబ్ధిదారులతో కలిసి.. పెద్ద ఎత్తున ఉద్యమిస్తే.. కూటమి ప్రభుత్వం స్పందించి.. రెన్యువల్ చేయిస్తామని హామీ ఇచ్చి.. నెలలు గడుసున్న ఇంతవరకు.. హామీ అమలు కాలేదన్నారు. ఆర్ డి టి సేవలు పేదలకు నిలిచిపోయేలా.. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ ను నిలిపేయడం... సేవలు పొందిన లబ్ధిదారులలో.. ఎంతో ఆవేదన గురవుతున్నారని, కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుఖమంచి శ్రీనివాసులు, దివ్యాంగుల సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంఘాల నాయకులు ఐ ఎమ్ ఎమ్ భాష, ఇమామ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు అండగా సీకే పల్లి ఎస్సై

**పౌష్టికాహార పంపిణీ**



**చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని ఎన్.ఎస్. గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తన దాతృత్వాన్ని చాటుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు.

**వైద్య పరీక్షలు - జాగ్రత్తలపై అవగాహన**

వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో సుమారు 70 మంది గర్భిణీలకు రక్త పరీక్షలు, స్కానింగ్ మరియు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. గర్భధారణ సమయంలో మహిళలు సరైన జాగ్రత్తలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

ఎస్సై మానవత్వం: ఏడాది పాటు పౌష్టికాహార భరోసా

సామాజిక బాధ్యతలో భాగంగా చెన్నేకొత్తపల్లి ఎస్సై గర్భిణీలకు అండగా నిలిచారు. తన సొంత ఖర్చులతో ఏడాది పాటు ప్రతి నెలా గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తానని ప్రకటించిన ఆయన, సోమవారం డాక్టర్ రవి నాయక్ చేతుల మీదుగా 70 మంది గర్భిణీలకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. గర్భిణీలతో పాటు ఆసుపత్రి సిబ్బందికి కూడా భోజన సౌకర్యం కల్పించడం గమనార్హం.

**ఘనంగా సన్మానం**

పోలీసు విధుల్లో బిజీగా ఉంటూనే, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న ఎస్సైను వైద్యాధికారి మరియు ఆసుపత్రి సిబ్బంది దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఖాకీ దుస్తుల్లో ఉన్న గొప్ప మనసును స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# రాప్తాడులో రైతులకు యూరియా పంపిణీ



**రాప్తాడు మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రాయితీ రూపంలో యూరియాను అందిస్తున్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ముందుగా యూరియా కావలసిన రైతులు నమోదు చేసుకున్న వారికి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సమీక్షా సమావేశం.

**మండలం వ్యవసాయ అధికారి ఏవో శుభకర్**



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోనిమండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మండలంలోని రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఈ--పంట అపఫర్ రైతుల నమోదు, ఆప్మ్స్ మొబైల్ యాప్ నమోదు వంటి అంశాలపై చర్చించి, రైతులందరి వివరాలు తప్పులేకుండా నమోదు చేయాలని సూచించారు.అలాగే కిసాన్ డ్రోన్ల ఉబెరేషన్ ద్వారా రైతులకు ఆధునిక సేవలు అందించడంతో పాటు, క్రాప్ కట్టింగ్ ఎక్స్‌పెరిమెంట్‌లను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమయపాలనతో నిర్వహించాలని ఏవో శుభకర్ ఆదేశించారు.

## బి టి పల్లి గ్రామంలో

# తాగునీటి సమస్యపై మహిళల ఆవేదన



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం లో బి టి పల్లి గ్రామంలో త్రాగునీరు సమస్య పై మహిళలు మాట్లాడుతూ మన గ్రామంలో త్రాగు నీరు కోసం ఒక కిలోమీటర్ పోయి త్రాగునీరు తీసుకురావాల్సిన వస్తుంది, ముఖ్యంగా వికలాంగులు ,దివ్యాంగులు వాళ్లు త్రాగునీరు కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు సర్పంచ్ కు చెప్పిన పట్టించుకోలేదు మన గ్రామంలో వీధి దీపాలు లేవు డ్రైనేజ్ లేదు సిసి రోడ్ లేదు మన గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని బి టి పల్లి గ్రామం మహిళలు తెలియజేశారు.

## టెన్త్ విద్యార్థుల ఇంటివద్దకే విద్యాశాఖ అధికారులు

### వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం సీ.బండమీదపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ పాఠశాలలోని టెన్త్ విద్యార్థులకు 100రోజుల శిక్షణా కార్యక్రమంను విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి పరిశీలించినట్లు ఎంఈఓలు నరసింహరాజు,శివ ప్రసాద్ లు హెచ్ఎం శోభ, ,విద్యా సిబ్బంది తెలియజేశారు. బండమీదపల్లి,శివపురం గ్రామాలలోని విద్యార్థుల ఇంటివద్దకు వెళ్ళి విద్యార్థులు ఎలా చదువుతున్నారని వారి ప్రణాళిక గురించి విద్యార్థుల తల్లి,దండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా కమిషనర్, జిల్లా కలెక్టర్ ,కడప ప్రాంతీయ సంచాలకులు,జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా రాత్రి సమయంలో విద్యార్థులు ఎలా చదువుతున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. బండమీదపల్లి,శివపురం గ్రామాలలోని స్నేహప్రియ, హరిప్రియ,శృతిహాసన్, కరుణ, స్వప్న,భరత్ కుమార్ ల విద్యార్థుల ఇంటివద్దకు పరిశీలించామని తెలిపారు. టెన్త్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు.

## హిందూపురంలో 15 న అభయ- నిస్వార్థ అర్హత పరీక్ష

**హిందూపురం మేజర్ న్యూస్:** ఈ ఏడాది 10 వ తరగతి పూర్తి చేసిన ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ కోసం నిర్వహించే అభయ-నిస్వార్థ అర్హత పరీక్ష ఈనెల 15 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు స్థానిక ఎంజీఎం ఉన్నత పాఠశాలలో జరుగనుంది. హిందూపురం కేంద్రంలో 361 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 15 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఎంజీఎం పాఠశాలకు దరఖాస్తులో నమోదు చేసిన ఫోన్ నంబర్ ఉన్న ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ తో రావాలి. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైతే 60 రోజులపాటు అనంతపురం సమీప అభయ క్యాంపస్ లో రెసిడెన్షియల్ గా ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్, ఆర్జీటి సెట్, అగ్రికల్చర్, సీఈటీ వంటి పోటీ పరీక్షల శిక్షణ అందిస్తారని అభయ నిస్వార్థ ప్రతినిధులు ఎన్.రాజశేఖర్ రెడ్డి, సిద్ధగిరి శ్రీనివాస్, కె.నాగరాజు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపుల పోలీస్ స్టేషన్ ను సోమవారం కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు నమోదు కేసులు వివరాలను పరిశీలించడం తో పాటు హత్య కేసులు, దొంగతనాలు కేసులు లోని ముద్దాయిలను అరెస్టు చేసి వారిపై త్వరగా ఛార్జిషీటు ఫైల్ చేసివారికి శిక్ష పడేటట్లు దర్యాప్తు చేయాలని తలుపుల ఎస్ఐ చెన్నయ్య కు ఆదేశించారు. ఆపై పోలీస్ స్టేషన్లో రికార్డులను డిఎస్పి పరిశీలించారు. మండ లంలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా పోలీసింగ్ చేయాలని ఎస్సై కు సూచనలు ఇచ్చారు.

## మహాశివరాత్రి ప్రత్యేక పూజలకు విరాళం



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** పట్టణంలోని శివాలయంలో మహా శివరాత్రి పండుగ రోజు నిర్వహించే ప్రత్యేక పూజలకు కన్యాదానం బొట్టు కార్యక్రమానికి వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బత్తల హరిప్రసాద్ సతీమణి డాక్టర్ సజిని కుమారి తరపున రూ.20వేల ను ఆలయ ప్రధాన అర్చకులకు మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దేవదేవుడైన పరమేశ్వరుని అనుగ్రహం లభించడంతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. అలాగే మహాశివరాత్రి నాడు ప్రతి ఒక్కరు నియమనిష్ఠలతో ఆలయానికి వెళ్లి స్వామి యొక్క కృపకు పాత్రులు కావాలని కోరారు.

## వస్తువుల సరఫరాల్లో అంగన్వాడి కార్యకర్తలపై అదనపు భారం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన వస్తువుల విషయంలో ఐసిడిఎస్ పిడి అవకతవకలకు పాల్పడిందని దాని వలన అంగన్వాడి కార్యకర్తలకు అదనపు భారం పడుతుందని బీ ఎస్పి పీ ధర్మవరం కన్వీనర్ సాకే వినయ్ కుమార్, సోమవారం పీజీఆర్ఎస్లో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడి కేంద్రాలకు ఇవ్వాల్సిన 13 వస్తులకు ,11 మాత్రమే అందించారని, అవి కూడా నాణ్యతలేవని, కాంట్రాక్టర్ నేరుగా కేంద్రాలకు సరఫరా చేయకుండా ప్రాజెక్టు కార్యాలయాలకు సరఫరా చేశారని, వస్తువులను సరఫరా చేయకనే ముందుగానే గుత్తేదారునికి డబ్బు చెల్లించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఆ వస్తువులను అంగన్వాడి కార్యకర్తలు కేంద్రాలకు తరలించడానికి అదనపు భారం పడుతుందని దానిని ఎవరు భరిస్తారని ఆయన కోరారు. అదేవిధంగా 50 కేజీల డ్రమ్ముల స్థానంలో 25 కేజీల నాణ్యతలేని, వాటిని పంపిణీ చేశారని ,ఖాళీల భర్తీలో జాప్యం, టెండర్ ప్రక్రియలో ఆలస్యం వంటి అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకు అవార్డులు ఇవ్వడం కూడా ప్రశ్నార్థకమని, తమ ఆరోపణలు అసత్యమని తేలితే తమపై చర్యలు తీసుకోవచ్చని, పి డి పై వచ్చిన ఆరోపణలను నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సంబోధి టీం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ రైతుల కాంపాక్ట్ బ్లాక్ పంటల పరిశీలన

### – డివిజనల్ ఇంచార్జ్ రమేష్



**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని హారేసముద్రం గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచురల్ ఫార్మింగ్ లో భాగంగా సి 1,ఎస్ టు ఎస్ అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ రైతుల కాంపాక్ట్ బ్లాక్ ధృవీకరణ కార్యక్రమాన్ని సంబోధి టీం ఆధ్వర్యంలో నిర్వహించామని డివిజనల్ ఇంచార్జ్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా హారేసముద్రం గ్రామంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయం కార్యక్రమం కింద సి1, ఎస్ టు ఎస్ అదేవిధంగా కాంపాక్ట్ బ్లాక్ రైతుల ధృవీకరణ కార్యక్రమం మూడు రోజుల పాటు జరగనుందని ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా సంబోధి రీసెర్చ్ ఢ కమ్యూనికేషన్స్ బృందానికి చెందిన నవీన్, ప్రసాద్, నరేశ్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించనున్నారని, సి1, ఎస్ టూ ఎస్ రైతుల వద్ద వ్యక్తిగతంగా వివరాలు సేకరించి, వారు అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మరియు రసాయనరహిత సాగు స్థితిని నమోదు చేయనున్నారన్నారు. కాంపాక్ట్ బ్లాక్ రైతులతో సమూహంగా సమావేశం నిర్వహించి, అమలు విధానం మరియు పంటల పరిస్థితిపై చర్చించనున్నారని ఆయన తెలిపారు. ఈ ధృవీకరణ కార్యక్రమానికి యం టి రమేష్ మరియు ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది పూర్తి సహకారం అందించారు. సేకరించిన సమాచారం మరియు క్షేత్రస్థాయి వివరాలను సంబోధి బృందం సమగ్రంగా నివేదిక రూపంలో సిద్ధం చేసి, జర్మనీలో ఉన్న కె ఎఫ్ డబ్ల్యు బ్యాంకుకు సమర్పించనున్నారన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియ ద్వారా గ్రామంలో ప్రకృతి వ్యవసాయ అమలు స్థితిగతులు నమోదు చేయబడనున్నాయని డివిజనల్ ఇంచార్జ్ రమేష్ తెలిపారు.

## కుటుంబ సర్వే ను పర్యవేక్షించిన ఎంపీడీఓ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని సోమయాజులపల్లి, మల్లమీదపల్లి, వేపరాల పంచాయతీల నందు సోమవారం కుటుంబసర్వేలో భాగంగా ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ పద్మనాభరెడ్డి పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వేని వేగవంతంగా నిర్ హించాలని ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, సిబ్బందికి ఎంపీడీవో ఆదేశించారు. అనంతరం గాండ్లపెంట లేఅవుట్ నందు పూర్తయినటువంటి పైప్ లైన్ పనులను ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ, మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య

### – తనకల్లులో విషాదం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఇందిరా నగర్ లో సోమవారం విషాద ఘటనచోటు చేసుకుంది. రెడ్డి ప్రసన్న (21) అనే యువతి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఇటీవల రెడ్డి ప్రసన్న పోషిస్తున్న పిన్నతల్లి మృతి చెందడంతో తీవ్ర మనోవేదనకు గురై ప్రసన్న సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దురదృష్టకర నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. యువతి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## ఖర్చు చేసిన నిధులను మంజూరు చేయాలి

### – పెనుకొండ సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట వైసీపీ జిల్లాఅధ్యక్షురాలు ఉషశ్రీ, వైసీపీ నాయకులు నిరసన



**సోమందేపల్లి ,మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి సర్పంచులు తమ సొంత నిధులు వినియోగించి అభివృద్ధికి కృషి చేశారని.. కానీ నేడు వైసీపీ సర్పంచులను టార్గెట్ చేస్తూ.. ఖర్చుపెట్టిన నిధుల బిల్లులు మంజూరు చేయకుండా అధికారులకు మంత్రి సవిత హుకుం జారీ చేశారంటూ వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మండిపడ్డారు. మా నిధులు మాకు ఇవ్వండి మహాప్రభ అంటూ సోమవారం పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సర్పంచులకు మద్దతుగా మాజీ మంత్రి పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ వెన్నెల్లో లేని విధంగా సర్పంచుల నిధులు ఆపేయాలంటూ అధికారులకు మంత్రి ఆదేశించడం జారీ చేయడం ఏమిటంటే తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. పంచాయతీలలో మౌలిక వసతుల కల్పన కోసం సర్పంచులు వడ్డీలకు అప్పులు చేసి ఖర్చు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులకు బిల్లులు చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించుకపోవడం బాధాకరమన్నారు. అధికారుల సైతం మంత్రికి వద్దాసు పలుకుతున్నారని నిధులు మంజూరు చేయకుండా పెండింగ్లో ఉంచిన అధికారులపై త్వరలోనే ప్రైవేట్ కేసులు వేస్తామని హెచ్చరించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబులుతున్న సమయంలో నిధులు మంజూరు చేయకుండా మంత్రి చరిత్ర అడ్డుకోవడం దుర్మార్గమంటూ విమర్శించారు. అనంతరం అనంతరం సబ్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులతోపాటు సర్పంచులు పాల్గొన్నారు.



## త్రాగునీరు సమస్య పై మహిళల ఆవేదన

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం లో బి టి పల్లి గ్రామంలో త్రాగునీరు సమస్య పై మహిళలు మాట్లాడుతూ మన గ్రామంలో త్రాగు నీరు కోసం ఒక కిలోమీటర్ పోయి త్రాగునీరు తీసుకురావాల్సి వస్తుంది, వికలాంగులు త్రాగునీరు కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు మన గ్రామ సర్పంచ్‌కు చెప్పిన పట్టించుకోలేదు గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని బి టి పల్లి గ్రామ మహిళలు అధికారులకు తెలియజేశారు.

## స్కూల్ భవనం నుంచి కిందపడి వ్యక్తి గాయాలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు మండలంలోని చెవిటివారిపల్లిలోని మండల పరిషత్ స్కూల్ భవనం నుంచి కిందపడి వ్యక్తి గాయాల య్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు స్థానిక స్కూల్ ఆవరణంలోని బాత్రూం పై ఏర్పాటు చేసిన బల్బు మరమ్మతులకు గురి కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు సాంబ అనే వ్యక్తిని బల్బు రిపేర్ చేయమ న్నారు. పాఠశాల భవనం పైకి నిచ్చెన పై ఎక్కి బల్బు రిపేర్ చేస్తుండగా ఒక్కసారిగా నిచ్చెన జారి పోవడంతో పై నుండి కిందపడి సాంబ గాయాల పాలయ్యారు. స్థానికులు గమనించి సాంబను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రైతు శ్రేయస్సే
# చంద్రబాబు ప్రభుత్వ ధ్యేయం

-సింగేపల్లి "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనునిత్యం రైతు శ్రేయస్సు, బాగుకోసం పని చేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బొమ్మనహాల్ మండలం సింగేపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన "మీ భూమి మీ హక్కు" పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ రైతు మేలుకోరే ప్రభుత్వానికి ప్రతి రైతు కుటుంబం కృతజ్ఞతగా ఉండాలని సూచించారు. రాబోయే 20ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొనసాగేలా తమ సంపూర్ణ మద్దతు, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మీరిచ్చిన అవకాశంతో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అన్నదాతల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తో రైతులకు తమ భూమిపై శాశ్వత హక్కు, అధికారం కలిపిస్తూ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయడం జరుగుతోందన్నారు. బొమ్మనహాల్ మండలంలో సుమారు తొమ్మిది వేల పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 6067 పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగిలిన సుమారు 2900 పాస్ పుస్తకాలను దశలవారీగా రైతులందరికీ అందజేయటం జరుగుతోందన్నారు. సింగేపల్లి గ్రామంలో 667 పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. 2025లో రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో 25వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రైతులకు రూ.60 కోట్లు మంజూరు చేయడం ఓ రికార్డని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ న హాల్ తహసిల్దార్ సి, మునివేలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కేశవరెడ్డి సింగల్ విండో చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, మాజీ ఎంపీపీ షణ్ముఖయ్య, టీడీపీ నాయకులు ముల్లంగి, నారాయణస్వామి, జగన్నాథ్ రెడ్డి, కుమ్మరి మల్లికార్జున, కొత్తపల్లి తిమ్మరాజు, పయ్యావుల అనిల్, పయ్యావుల మోహన్, కొత్తపల్లి మహేంద్ర, గోపాల్, బొంబాయి ఈరన్న, కేపీ వన్నూరుస్వామి, కేశప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అంతర్జాతీయ పరిశోధక బృందం రాక



**కూడేరు మేజర్ న్యూస్:–** కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామం యందు సోమవారం రైతులతో పకృతి వ్యవసాయంపై అంతర్జాతీయ పరిశోధక బృందం చోళ సముద్రం గ్రామం యందు పర్యటించారు.భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయ్ కుమార్,ఈ వి సి .రూట్ ఐఏఎస్,వారి ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం చేయడానికి సర్డ్,ఇంటర్నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్, నుంచి వచ్చిన అంతర్జాతీయ పరిశోధక బృందం వారు సీటీ,ఓ.లక్ష్మ నాయక్,సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్.నవీన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా,డివిజన్ కూడేరు మండలం,జయపురం యూనిట్ చోళసముద్రం గ్రామాన్ని సందర్శించింది. ఈ బృందంలో డా.బ్రునో డోరియన్ (సీనియర్ ఎకనామిస్ట్)(ఫ్రాన్స్),మిస్ డాక్టర్.క్యారీ లేపాల్ట్, పీహెచ్‌డీ పరిశోధకురాలు(ఫ్రాన్స్ వారు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయంపై సెమీ–డైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించే ఉద్దేశంతో ఈ పర్యటన జరగగా, ముందుగా ఛాంపియన్ ఫార్మర్ నాగవేని సాగు చేసినా ఏ గ్రేడ్ వేజిటబుల్ మోడల్ గ్రౌండ్ నట్ ఏ గ్రేడ్ మోడల్ ఎటిఎం మోడల్ చూడడం జరిగింది అలాగే ఛాంపియన్ ఫార్మర్ తో ఇంటర్వ్యూ చేయడం జరిగింది అలాగే వీరంజినేయులు గారి తో ఇంటర్వ్యూ తీసుకోవడం ఎస్ హెచ్ జి లీడర్ వన్నూరమ్మతో చర్చించడం జరిగింది.అలాగే నూతనంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులు, రసాయన వ్యవసాయం చేస్తున్న రైతులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారు.ఎల్1'o, ఎల్2'o. ఎన్ ఎఫ్ ఐలు ఎల్3 లు ఎం ఎం ఎల్ ఎఫ్ లు గ్రామ మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఉమా త్రిలింగేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని త్రిలింగేశ్వరస్వామి ఆలయంలో దాతలు, కమిటీ ఆధ్వర్యంలో ఉమా త్రిలింగేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు కళ్యాణ మహోత్సవం కూడా భక్తుల నడుమ నిర్వహించారు. అనంతరం దాదాపు 2000మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. తదుపరి పట్టణ పురవీధులలో స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాల ఏకుల సంఘం బీరే నారాయణస్వామి, కుమారులు అన్వేషర్ బాబు, బాబు కృష్ణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ఎదుట సర్పంచుల ధర్నా..

-మేము ఖర్చుపెట్టిన నిధులు ఇవ్వండి



**పెనుకొండ అర్బన్ మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలోని ఆర్డీవో ఆఫీస్ ముందర వైసిపి సర్పంచులు సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. నేడు వైసీపీ సర్పంచులను టార్గెట్ చేస్తూ, వాళ్లు ఖర్చుపెట్టిన నిధులను అమలు చేయకుండా అధికారులకు హుకుం జార్చేసిన మంత్రి సవిత తీరుపై తీవ్రంగా ఖండిస్తూ మా నిధులు మాకు ఇవ్వండి అంటూ పెనుకొండ సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట సర్పంచులు నిరసన చేశారు. మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఉషశ్రీ చరణ్ ఈ కార్యక్రమంలో సర్పంచులకు మద్దతు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా, సర్పంచుల నిధులను ఆపేయాలంటూ అధికారులకు హుకుం జారీ చేసిన మంత్రి సవిత తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. పంచాయితీల మౌలిక వసతుల కోసం అప్పులు చేసి, వడ్డీలకు తెచ్చి ఖర్చు చేసిన సొమ్మును, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న స్పందించకపోవడంతో చాలా బాధాకరమన్నారు. అధికారుల సైతం మంత్రికి వత్తాసు పలుకుతున్నారని, నిధులు మంజూరు చేయకుండా పెండింగ్లో ఉంచిన అధికారులపై త్వరలో ప్రైవేట్ కేసు వేస్తామని హెచ్చరించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో నిధులు మంజూరు చేయకుండా మంత్రి సవిత అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ మండిపడ్డారు. అనంతరం 14, 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తు జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ, సర్పంచులు ఆర్డీఓ ఆనంద్ కుమార్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగులూర్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, సోమందేపల్లి జడ్పిటిసి అశోక్ సి నారాయణరెడ్డి, సోమందేపల్లి మండలం ముద్దుపుకుంట సర్పంచ్ కిష్టప్ప, గజేంద్ర, అశ్వత్ మరియు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# రోటరీ పాఠశాల విద్యార్థి ఆసుపత్రి పాలు !

తోటి విద్యార్థి పైకి ఎత్తి క్రిందకు వేయడంతో పక్కకు వచ్చిన ఎముక






**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** తోటి విద్యార్థి ఒక విద్యార్థిని ఆడుకుంటూ పైకి ఎత్తి క్రిందకు వేయడంతో తొడ పైభాగంలో ఉన్నటువంటి ఎముక పక్కకు వచ్చి ఆసుపత్రి పాలైన సంఘటన గుంతకల్ పట్టణంలోని రోటరీ పాఠశాలలో సోమవారం జరిగింది. రోటరీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇద్దరూ సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఇంటర్వెల్ సమయంలో ఆడుకుంటున్నారు. 9వ తరగతి విద్యార్థి ఏడవ తరగతి విద్యార్థిని బలంగా పైకి ఎత్తి క్రిందకు వేశాడు. దాంతో ఆ విద్యార్థి లేవలేక అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. విషయం తెలుసుకున్న పాఠశాల పిఈటి తోటి ఉపాధ్యాయులు గాయపడిన విద్యార్థిని గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు చేసి తొడ పైభాగాన ఉన్నటువంటి ఎముక పక్కకు వచ్చిందని వెంటనే జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. విషయం తెలుసుకున్న గాయపడిన విద్యార్థి బంధువులు, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలోకి వెళ్లి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ న్యాయం చేయాలని కోరారు. అంతేకాకుండా ఆసుపత్రి వద్ద విద్యార్థినినీ అంబులెన్స్ కు అడ్డంగా పడుకోబెట్టి ధర్నా నిర్వహించారు. దాంతో రోటరీ పాఠశాల కమిటీ సభ్యులు అందరూ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొనీ గాయపడిన విద్యార్థి వైద్యానికి అయ్యే ఖర్చు పూర్తిగా భరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థిని అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై పాఠశాల కరస్పాండెంట్ ను వివరణ కోరగా.. పాఠశాల ప్రాంగణంలో ఇద్దరు విద్యార్థులు ఆడుకుంటూ ఉన్నట్లుండి జరిగిందని విద్యార్థి యొక్క వైద్యానికి అయ్యే ఖర్చు పూర్తిగా భరిస్తామని తెలిపారు. మునుముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యార్థులను హెచ్చరిస్తామని పేర్కొన్నారు.

# ఆర్డిటి ట్రస్ట్ నిలిస్తే పేదల జీవితం ఆగిపోతుంది

**- ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ అనుమతి తక్షణమే మంజూరు చేయాలి**

**-కలెక్టర్ కోరిన సత్యసాయి జిల్లా ఆర్డిటి పరిరక్షణ కమిటీ**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో గత 56 సంవత్సరాలుగా పేదలు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసంసేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థ సేవలు కొనసాగాలంటే, సంస్థకు సంబంధించిన ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ అనుమతిని తక్షణమే మంజూరు చేయాలని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ పరిరక్షణ సమితి మరియు బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ లక్షలాది పేద ప్రజల జీవనాధారమని, ఆరోగ్యం, విద్య వంటి కీలక సేవలు నిలిచిపోతే గ్రామీణ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.అలాగే ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప మాట్లాడుతూ, ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ అనుమతి ఆలస్యం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శిస్తూ, అణగారిన వర్గాలకు అండగా ఉన్న సంస్థను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు.బత్తలపల్లి మండల కేంద్రంలోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆసుపత్రి గ్రామీణ పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ప్రజారోగ్యానికి కీలకంగానిలుస్తోందని నా యకులు గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ అనుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాకే కుళ్లాయప్ప, నిడిగళ్ళు ధను, అశోక్ బాబు, సాకే వినయ్ కుమార్, సాకే హరి, రాచర్ల నారాయణ స్వామి పాల్గొన్నారు.

### పేరూరు గురుకుల పాఠశాలలో ఐదో తరగతికి

# దరఖాస్తు చేసుకోండి.. ప్రిన్సిపాల్ రమేష్



**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేయబడిన పాఠశాలలు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు అని రామగిరి మండలంలోని పేరూరు మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ,వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈ ప్రవేశపరీక్షకు?ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని,?ఎంపిక విధానం ప్రవేశ పరీక్ష లో ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుంది అని, అలాగే దరఖాస్తు చేసుకోవడానికి? విద్యార్థి ఆధార్ కార్డ్.?పాస్పోర్టోటోలు ?కుటుంబ ఆదాయ ధృవీకరణ పత్రం,కులం సర్టిఫికేట్?స్టడీ సర్టిఫికేట్ (4వ తరగతి) ఉండాలని ప్రిన్సిపాల్ రమేష్ శెట్టి పేర్కొన్నారు. నేటి కాలంలో గురుకులాలకు గట్టి పోటీ ఉంటుంది ఎందుకంటే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, నాణ్యత మైన భోజనాన్ని అందించడం వలన గురుకుల పాఠశాలకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి అని ఆయన తెలిపారు.ఆసక్తి గల తల్లిదండ్రులు అధికారిక వెబ్సైట్ ద్వారా లేదా నేరుగా పాఠశాల కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు. నిర్ణీత గడువు ముగియక ముందే దరఖాస్తులను సమర్పించగలరు అని తెలియజేశారు.

# ధర్మవరంలో 11న జాబ్ మేళా..

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో జాబ్ మేళా--2026ను నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో, సంపూర్ణ సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాధారిత ఉపాధి కల్పనలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన కార్యక్రమమని మంత్రి కార్యాలయం పేర్కొంది. ఫిబ్రవరి 11, 2026 (మంగళవారం) నాడు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ జాబ్ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళాలో ఈఎంఎంఐ ఈ ఈ గ్రూప్, అపోలో ఫార్మసీలు, కోటక్ మహీంద్రా బ్యాంక్ (మైక్రోఫైనాన్స్), బిగ్ బాస్కెట్, టాటా ఎలక్ట్రానిక్స్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, ప్రీమియర్ ఎనర్జీస్, డిక్సన్ ఎస్వీజీస్ సర్వీసెస్, కాన్సెంట్రిక్స్ స్టాఫింగ్ సొల్యూషన్స్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయి. ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీయూసీ వంటి అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రొడక్షన్, క్వాలిటీ, అసోసియేట్, టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, కస్టమర్ సపోర్ట్, స్టోర్ ఎగ్జిక్యూటివ్ వంటి విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగాలు బెంగళూరు, హైదరాబాద్, పెనుకొండ, కడప, నాయుడుపేట, అనంతపురం తదితర ప్రాంతాల్లో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. నెలకు సుమారు రూ.12,000 నుండి రూ.25,000 వరకు వేతనం, కొన్ని కంపెనీల్లో ఆహారం, వసతి, రవాణా సదుపాయాలు, ప్రోత్సాహకాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాకు హాజరుకావాలనుకునే అభ్యర్థులు ముందస్తుగా https://naipunyam.ap.gov.in వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన ధృవపత్రాలతో జాబ్ మేళాకు హాజరుకావాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం తరపున విజ్ఞప్తి చేశారు.అదనపు వివరాలకు 91822 88465 నంబర్ను సంప్రదించాలని తెలియజేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం యథాతథంగా పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు డిమాండ్ చేశారు. విబిజి రాంజీ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్న రాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదల జీవనాధారం అని, ఇందులో మార్పుల పేరుతో కార్మికుల హక్కులను హరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. డిజిటలైజేషన్, ఆధార్ అనుసంధానం వంటి చర్యల వల్ల అనేకమంది కూలీలు పని దొరకక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వృద్ధులు, మహిళా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడమే కాకుండా పని దినాలను కూడా తగ్గిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి కనీసం 100 రోజుల పని కల్పించడమే కాకుండా, కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని సిపిఐ డిమాండ్ చేసింది. పథకాన్ని బలహీనపరిచే అన్ని మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని, పాత విధానాలనే కొనసాగిస్తూ పేదల జీవనోపాధిని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీవో బివి రవి ప్రసాద్ కు సంబంధిత వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గన్నేమోహన్, వజ్రకరూరు కార్యదర్శి హసేన్ భాష, సీనియర్ నాయకులు పురిడి తిప్పయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు నూర్జహాన్ బేగం, ఏఐటీయూసీ నాయకులు చక్రధర్, గణప వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# 15 లోపు గ్రామ కమిటీలను పూర్తి చేద్దాం

**-వైసీపీ అబ్బర్వర్ తిమ్మరాయుడు**

కుందుర్పి(మేజర్ న్యూస్) ఫిబ్రవరి 15 లోకి అన్ని మండలాల్లోనూ కమిటీలను పూర్తి చేద్దామని వైసిపి మండల అధ్యక్షుడు ములకనూరు తిమ్మరాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైసీపీ సీనియర్ నేత సత్యనారాయణ శాస్త్రి స్వగృహంలో వైసీపీ మండల కన్వీనర్ హనుమంతరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుందుర్పి మండల వైసీపీ అబ్జర్వర్ తిమ్మరాయుడు హాజరై ఫిబ్రవరి 15 లోకి అన్ని గ్రామ కమిటీ చేద్దామని దానిద్వారా పార్టీ బలపడుతుందన్నారు నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను కమిటీల్లోకి తీసుకోవాలని, నాయకులు అందరూ సమన్వయం కలసి కట్టుగా ముందుకెళ్లాలి అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని,అందుకోసం సోషల్ మీడియాను ఓఆయుధంగా ఉపయోగించుకోవాలని క్లస్టర్ ఇన్చార్జులు, పరిశీలకులు, సచివాలయాల ఇన్చార్జ్లకు పార్టీశ్రేణులుకు మండల అబ్జార్వర్, ములకనూరు, తిమ్మరాయుడు సూచిం చారు. అనంతరం అబ్జర్వర్ తిమ్మరాడును వైసిపి నాయకులు ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వైసీపీ మండల ఉపాధ్యక్షుడు బీమప్ప, తాలూకా మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నాగరాజు,బీసీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాము,వాల్మీకి మాజీ డైరెక్టర్ పాలాక్షి, సర్పంచులు మారుతీశ్వర రామమూర్తి, హాసీనాబీ ఆథావుల, మహాదేవి గంగాధర,జగన్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్,రామ్మూర్తి,అంజి, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,పార్టీ వివిధ రాష్ట్ర,జిల్లా,తాలూకా, మండల వివిధ గ్రామాల అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి



## సీఐ ఆంజనేయులు ను పరామర్శించిన దళిత నాయకులు



**హిందూపురం మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండలం టేక్ లోడు అడవి ప్రాంతంలో ఈనెల 6 వ తేదీన జరిగిన ఘటనలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ కావడి నాగేంద్ర చేతి లో గాయపడిన హిందూపురం రూరల్ సీఐ ఆంజనేయులు ని సోమవారం హిందూపురం, లేపాక్షి మండలాలకు చెందిన దళిత నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సతీష్ కుమార్, లేపాక్షి మండలం దళిత నాయకులు ఎం నరసింహమూర్తి, జి ఎన్ నరసింహులు, కొండూరు సిద్ది లింగప్ప, నాగభూషణ్, జి ఎ నరసింహమూర్తి, అంగడి మూర్తి, గంగరాజు, సాయికుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విబిజీ రాంజీ పథకంతో.. మరింత పేదరికంలోకి గ్రామీణ వ్యవసాయ కూలీలు


**కొత్త పథకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి జిల్లా డ్వామా కార్యాలయం ఎదుట ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ వ్యవసాయ కూలీలను మరింత పేదరికంలో.. నెట్టివేసే.. వి బిజీ రాంజీ పథకాన్ని.. కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని డ్వామా కార్యాలయం ఎదుట సిపిఐ , వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి హాజరై మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని విమర్శించారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చిందన్నారు. ఈ పథకానికి 'వి బి జీ రాంజీ' అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ తీసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండు చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యమన్నారు. సిపిఐ జిల్లా సహాయకార్యదర్శులు సి.మల్లికార్జున,జె.రాజారెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎపిడి సుధాకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమములో సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు టి నారాయణస్వామి, మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. పద్మావతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, చిన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి పెదయ్య. గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై యల్ రామాంజినేయులు,మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతి, బి కె ఎస్, కూడేరు, అనంతపురం సిపిఐ మండల కార్యదర్శులు బి. రామకృష్ణ, .బి నాగేంద్ర, జి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలలో నిరుద్యోగ సమస్యపై చర్చించాలి

### ఎఐవైఎఫ్




**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వివిధ ప్రభుత్వశాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర సమితి రాష్ట్ర వ్యాప్త నిరసనల పిలుపులో భాగంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్మవరం ఆర్డీవో ఇన్చార్జి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సకల రాజా మాట్లాడుతూరానున్న అసెంబ్లీ సమావేశాలలో నిరుద్యోగ సమస్యపై చర్చించాలనీ ఎన్నికల హామీమేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలనీ ఆయన కోరారు.రాష్ట్రంలో వివిధ ప్రభుత్వశాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే భర్తీ చేస్తామనీ ప్రతి సంవత్సరము జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాము, నిరుద్యోగ యువతకు శిక్షణ మరియు ప్రోత్సహకాలు ఇచ్చి పారిశ్రామికవేత్తలు గా మారుస్తామన్నారన్నారు. ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి నీ కోనసాగించాలన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపును ఇస్తూ గోడపత్రికలను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన పెద్దవడుగూరులో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఫ్రీ ట్రేడింగ్ అగ్రిమెంట్ చేసిందని దీనివల్ల దేశవ్యాప్తంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ ఒప్పందాన్ని రద్దు చేసేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయడానికి సిపిఎం పార్టీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను రైతులు వ్యవసాయ కార్మికులు సమాజసేవకులు మరియు విద్యార్థులు జయప్రదం చేయడానికి సహకరించాలని కోరుతూ ఈ కార్యక్రమం పై గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతుల సుధీర్ రెడ్డి దుర్గన్న సుంకన్న వెంకట్రాముడు జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డిటి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ చేయకపోతే.. మరో పొలికేకకు సిద్ధం



ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పేదరికంలో మగ్గుతున్న అనంత ప్రజలకు తన సేవల ద్వారా.. హక్కున చేర్చుకొని.. సేవలందించిన ఆర్డిటి సంస్థకు.. కష్టకాలంలో అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్ పేర్కొన్నారు. ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మంచు ఫెర్రర్ ను సోమవారం ఆయన కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో నాయకులు ,కార్యకర్తలు కలసి.. ఆర్డిటి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని.. అడిగి తెలుసుకున్నారు. అయితే ఫెర్రర్ ఈనెల ఆఖరుకు.. ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కు సంబంధించి పూర్తి వివరాలు తెలుస్తాయని తెలిపారు. బీసీ ఆర్ దాస్ మాట్లాడుతూ పేదలకు.. విదేశాల ద్వారా నిధులు తెచ్చి.. విశేష సేవలు అందించిన.. ఆర్ డి టికు.. నేడు ఆసుపత్రుల నిర్వహణ, ఉద్యోగుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులలో.. సంస్థ స్థలాలను, ఆస్తులను అమ్ముకోవాల్సిన.. పరిస్థితులు ఏర్పడడం బాధాకరమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ చూపి .. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ఏ రెన్యువల్ చేయాలని ఆయన కోరారు. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోతే.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్డిటి లబ్ధిదారులతో కలిసి.. పెద్ద ఎత్తున మరో పొలికేకకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుందుర్పి ఓబయ్య, నాగరాజు, జేసీ శేఖర్, దొడ్డప్ప, రాజగోపాల్, ఎంసీ రాయుడు, లింగప్ప, తిప్పేస్వామి, గోవిందు, గౌరయ్య, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం..

### ఉద్యమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు.



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ.ఎన్.మాలింగప్ప,వై.జోగప్ప ఆధ్వర్యంలో మడకశిర మండల పరిధిలో గల బుల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు.కె.విశ్వనాథ్ అధ్యక్షతన సోమవారం యుటిఎఫ్,పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్,అధ్యక్షులు కే.భూతన్న,జిల్లా కార్యదర్శి, డి.నరసింహప్ప,లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించలేదని కనుక ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని 12వ పిఆర్ సి.కమిటీ చైర్మన్ నియామకం చేయాలని, ఆలస్యమైతే 29% మధ్యంతర భృతి చెల్లించాలని ఇంకను పెండింగ్ లో ఉన్న డిఏలను విడుదల చేయాలని సరెండర్ లీవ్స్ బిల్లు బకాయిలను మరియు ఇతర ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని పలు సమస్యలపై డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పి.ఓబన్న,ఎం.లక్ష్మీనారాయణ,వెంకటేష్ ప్రసాద్,నరసింహామూర్తి,సుహాసిని,నాగవేణి, మాధవి,లక్ష్మీదేవి,నాగదీప, హేమలత,మోహన్, మధుసూదన్,దొరబాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం కుంటకు చెరువు నీటిని తరలించండి... బొమ్మన ఓబిరెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల శ్రీ రంగరాయల చెరువు నుండి గోవిందరాయునిపేట కాలువ ద్వారా ఈస్ట్ నరసాపురం కుంటను నీటితో నింపాలని రీసర్వే డిప్యూటి తహశీల్దార్ నారాయణ స్వామికి కూటమి నాయకులు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి మాట్లాడుతూ చెరువు నుండి వృధాగా పోతున్న నీటిని కుంటకు తరలించి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీంతో పశువులకు తాగునీరు లభించడంతో పాటు రైతుల బోరుబావులకు తంపు రావడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని తెలియజేశారు.నీరు వృధాగా పోకుండా వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సీ. వెంకటేష్ , మెండెం సురేంద్రబాబు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

### ఎంపీడీవో రామారావు



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ ఈరన్న నేతృత్వంలో సమావేశమును నేడు మంగళవారం ఉదయం 10:30 గంటల నిమిషాలకు అధ్యక్షులు మండల ప్రజా పరిషత్ వారి నోటీసు ఉత్తర్వుల మేరకు మండలంలోని శాసనమండలి సభ్యులు మరియు శాసనసభ్యులు, జిల్లా పరిషత్ నియోజకవర్గం సభ్యులు, అమరాపురం మండలమునకు చెందిన అందరూ మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యులు హాజరుకావాలని అలానే మండలంలోని అధికారులు వ్యవసాయము, వైద్యము, విద్య, గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ గృహ నిర్మాణ, త్రాగునీటి, విద్య, పౌరసరపర మరియు రెవిన్యూ, పశుపోషణ, విద్యుత్, అంగన్వాడి, తెలుగు సాంఘిక సంక్షేమ బాలుర బాలికల వసతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పనులు వారు, హార్టికల్చర్, మైనర్ ఇరిగేషన్, ఏపీఎస్ఆర్టీసీ, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక వారు మరియు ఇతరముల ప్రభుత్వ అధికారులు హాజరై సర్వసభ్య సమావేశమును విజయవంతంగా నిర్వహించాలని మండల పరిషత్ అధికారి రామారావు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో వాటర్ ప్లాంట్ కోసం విరాళం



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థానిక వినాయక సర్కిల్ అసోసియేషన్ సభ్యులు విరాళామంద చేశారు ఈ మేరకు సోమవారం స్థానిక ఆసుపత్రిలో కమిటీ సమావేశం నందు కమిటీ సభ్యులకు ఒక లక్ష 70000 నగదు ఈ సందర్భంగా విరాళం దాతలు, ఆసుపత్రి కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాయదుర్గం గౌరవ శాసనసభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి చైర్పర్సన్ శ్రీ కాలువ శ్రీనివాసులు పిలుపుమేరకు రాయదుర్గం 100 పడకల ఏరియా ఆసుపత్రిలో పేద రోగుల సౌకర్యార్థం గంటకు 1000 లీటర్ల కెపాసిటీ కలిగిన ఆర్వో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు 1,70,000 విరాళం అందించడానికి సర్కిల్ వినాయక అసోసియేషన్ మరియు హిందూ మహాసమ్మేళన సమితి సభ్యులు ముందుకు రావడం అభినందనీయం. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 1,70,000 మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీమతి ఐతీ. జ్ఞానసుధ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పోగునూలు కళ్యాణ్ చక్రవర్తి, కొండాపురం శ్రీనివాసులు, జయంతి సురేష్, శ్రీమతి సంపత్ కుమారి మరియు శ్రీవినాయక సర్కిల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి బీసా శ్రీనివాసులు మరియు కేరే వినాయక ఇతర సభ్యులు తాయి శేఖర్ కోదండ సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ ప్రసాద్ మామిళ్ళ మల్లికార్జున రాజేష్ నాగరాజు రేకులకుంట సత్యనారాయణ పాల్గొన్నారు అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ జ్ఞాన సుధా మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఆసుపత్రి అభివృద్ధి కొరకు అవసరమైన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తామని వినాయక సర్కిల్ అసోసియేషన్, హిందూ మహాసమ్మేళన సమితి సభ్యులు పేర్కొన్నారు. రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని అందరి సహకారంతో జిల్లాలోని మెరుగైన వైద్య సేవలు అందించే ఆసుపత్రిగా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీమతి జ్ఞానసుధ పిలుపునిచ్చారు.

# జిల్లా వైసీపీ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షు లుగా ధర్మవరం పట్టణానికి చెందిన రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. తమ ఎంపికకు సహకరించిన స్థానిక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ తనను జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకిచ్చిన ఈ పెద్ద అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ యువతలో పార్టీ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చందమూరి నారాయణ రెడ్డి, మాసపల్లి సాయి కుమార్, చంద్ బాషా, చింత భాస్కర్ రెడ్డి, దేవరపల్లి అశోక్ రెడ్డి, పోతుకుంట రామ్మోహన్ రెడ్డి, బిల్లే శ్రీనివాసులు, విజయ్,బత్తిని ప్రశాంత్,శీలం విష్ణువర్ధన్, చింత రమణ రెడ్డి, శ్రావణ్, సూర్యప్రతాప్ రెడ్డి, బైపాల్ రెడ్డి, అశోక్ కుమార్, విశ్వనాథ్ రెడ్డి, వాల్మీకి దిలీప్, జక్కా భార్గవ, నాగార్జున, అప్పిరెడ్డిగారి పరశీదామా రెడ్డి, తిరుమల్ రెడ్డి,సుధీర్ రెడ్డి, బన్నీ,బాచి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పూర్వ పద్ధతిలోనే కొనసాగించాలి.

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ చట్టాన్ని పూర్వ పద్ధతిలోనే కొనసాగించాలని సిపిఐ నాయకులు మండల కార్యదర్శి వెంకట్రాముడు యాదవ్ సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డిలు డిమాండ్ చేశారు.

మండల కేంద్రమైన పెద్దవడుగూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద వీరు ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో బారెన్ సాహెబ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్యారెంటీ పథకాన్ని నేరుగాస్తారని దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై అదన బారాలు వేసే విధంగా కొత్త పథకాన్ని రూపొందించింది అని దీనివల్ల ముందే ఆర్థిక లోటుతో సతమతం అవుతున్న ఆంధ్రప్రదేశ్ ఉపాధి హామీ పథకానికి 40% నిధులు కేటాయించాలంటే పెను భారం ఐ అభివృద్ధి కుంటుపడుతుందని కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే జీ రాంజీ పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి హుస్సేన్ పీరా రంగనాయకులు సుధాకర్ గౌడ్ నాగేంద్ర రామయ్య శ్రీనివాసరెడ్డి నాగరాజు నారాయణ స్వామి మల్లికార్జున ఓబిరెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త చట్టం జి.రామ్.జి ను ఉపసంహరించాల్సిందే



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ కష్టజీవుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ,ఆర్ యస్ యస్ విధానాలు మారాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ హెచ్చరించారు. సిపిఐ గుంతకల్ మండల పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుంతకల్లు ఎంపీడీవో ఆఫీస్ ముందు సోమవారం ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆవుల శేఖర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ విధానాలు మారకపోతే గద్దె దిగాల్సిందేనన్నారు. జి రామ్ జి కొత్త చట్టం అమలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు. రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఆగవని, ఐక్య ఉద్యమాలకు తీవ్రతరం చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ ద్వారా గత 20 సంవత్సరాలుగా, పేదలు, మహిళలు, చిన్న,సన్నకారు రైతులు, చేతి వృత్తుదారులు ఉన్న గ్రామాల్లోనే వలసలు వెళ్లకుండా ఉపాధి పనులు పొందుతున్నారని, వారికి ఎంతో కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతున్నదని అన్నారు. గ్రామీణ పేదలు ఖర్చు పెట్టబట్టే దేశ ఆర్థిక వృద్ధి పెరుగుతుందని, స్వయాన దేశ ఆర్థిక నిపుణులు చెప్పినప్పటికీ నరేంద్ర మోడీ పెడచెవిన పెట్టడం చాలా బాధాకరమైన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, సహాయ కార్యదర్శి, రామాంజనేయులు యాదవ్ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసి దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు విడుదల....



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలోని మున్సిపల్ జెఏసి కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి ఆనంద్ రాజు మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 12 న హిందూపురం పట్టణంలోని ఇందిరాపార్క్ నుండి చిన్న మార్కెట్ వరకు దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ మరియు అంగన్వాడి, ఆశ, స్కూల్ స్విపర్స్ మరియు ఆటో వర్కర్స్, పరిశ్రమలో పనిచేసే కార్మికులు, రైతులు, రైతు కూలీలు ఈ ర్యాలీ, సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులకు పనిగంటలు పెంచుతూ కనీస వేతనాలు అమలు చేయకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీల సేవలో మునిగితేలుతున్నారని సామాన్య ప్రజలపై భారాల మోపుతూ ఆ భారాల నుండి వచ్చిన నిధులను కార్పొరేట్ కంపెనీలకు వెదజల్లుతున్నాడని ఎద్దేవ చేశారు. రైతుల పండించిన పంటలకు కనీస మద్దతు ధర లేక రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, ఇంజనీరింగ్ విభాగాపు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంగాధర్ పట్టణ అధ్యక్షులు మారుతి, ఉపాధ్యక్షుడు మంజు, ఆటో యూనియన్ అధ్యక్షులు సమీవుల్లా, ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు చాంద్ బాషా, ఇమ్రాన్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాజు ,ఉపాధ్యక్షుడు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలి.. ఏఐవైఎఫ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.. త్వరలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలని.. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ




రాష్ట్రంలోని కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే భర్తీ చేస్తాము, ప్రతి సంవత్సరము జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాము, నిరుద్యోగ యువతకు శిక్షణ, ప్రోత్సహకాలు ఇచ్చి పారిశ్రామికవేత్తలు గా మారుస్తామనీ, నిరుద్యోగ యువతకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తాము అని హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. వెంటనే డిమాండ్లను పరిష్కరించకపోతే.. ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రెష్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు ధనుజయ్, నగర నాయకులు రాంబాబు, సురేంద్ర, తేజ రియాజ్, తనుష్, లలిత్నాయక్ ,గౌతమ్ , జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## సొంత పంచాయతీలో చురుకుగా పాల్గొన్న కోడిపల్లి కామరాజు



**అగళి మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి భయపెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన పార్టీ అండగా ఉంటుందని అగ ళి ఇన్చార్జ్ రొళ్ల జెడ్ పి టి సి అనంతరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపారు. మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు సమావేశాన్ని అగళి మండలంలో సోమవారం ఆర్జీపల్లి, కోడిపల్లి పంచాయతీలలో నిర్వహించారు. జెడ్పిటిసి అనంతరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు చురుకైన కార్యకర్తలను గుర్తించి గ్రామ కమిటీలో చేర్చాలని సూచించారు. కమిటీలో ఉండే కార్యకర్తల డేటా నేరుగా జగనన్న డాష్ బోర్డుకి లింక్ అవుతుందని వారికి పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్ర బిందువుగా ఉంటారని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని నమ్మకంగా చెప్పారు. అమరాపురం మండలం పరిశీలకులు కోడిపల్లి కామరాజు తన సొంత పంచాయతీ అయిన కోడిపల్లి గ్రామం లో రచ్చబండ కార్యక్రమంలో గ్రామ కమిటీలో చాలా చురుకుగా



పాల్గొని గ్రామ కమిటీలు ఎంపికలో పాల్గొన్నారు. అనంతరం అగళి ఇన్చార్జులు అనంతరాజు, భూతరాజు, కన్వీనర్ లు స్టూడియో శ్రీనివాసు, పంచాయతి కన్వీనర్ రామచంద్రప్ప ల కు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లు అనంతరాజు, భూతరాజు కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ పంచాయతీ కన్వీనర్ రామచంద్రప్ప అమరాపురం మండల అబ్జర్వర్ కోడిపల్లి కామరాజు, గంటా నాగరాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గంగాధర్,రవి,ప్రశాంత్, మను, హరీష్,నవీన్, రంగప్ప, దళిత యువ నాయకుడు ఈరన్న,కిట్టప్ప, ఎస్.నాగరాజు,కాంతన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో 'ఉబరైజేషన్' యాప్ ద్వారా యంత్రాల బుకింగ్

## రైతులకు ఏఓ శేఖర్ నాయక్ పిలుపు

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను జోడించి, రైతులు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పనులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం 'వ్యవసాయ యాంత్రికరణ ఉబరైజేషన్' విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) శేఖర్ నాయక్ కోరారు. సాధారణంగా పంట కోత సమయంలో లేదా నూర్పిడి సమయంలో యంత్రాల కొరత వల్ల



రైతులు ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యకు పరిష్కారంగా యాప్‌ను తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. యాప్ ద్వారా కోత యంత్రాలు నూర్పిడి యంత్రాలు ఇతర సస్యరక్షణ పరికరాలను సమయానుకూలంగా బుక్ చేసుకోవచ్చు. వ్యక్తిగతంగా యంత్రాలను వెతుక్కునే పని లేకుండా, నిర్ణీత ధరలకే సేవలు పొందే వీలుంటుంది. యంత్రాలు కలిగిన రైతులను ఒక గ్రూపుగా చేసి, వారిని 'సర్వీస్ ప్రొవైడర్లు'గా గుర్తిస్తారు. దీనివల్ల యంత్రాలు ఉన్న వారికి ఉపాధి, అవసరమైన వారికి సేవలు లభిస్తాయి. రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి తమ వివరాలను యాప్‌లో రిజిస్టర్ చేసుకోవాలి. రైతు పేరు, ఫోన్ నంబర్, భూమి వివరాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి. యంత్రాలు ఉన్న రైతులు తమ పరికరాల వివరాలను నమోదు చేసి సర్వీస్ ప్రొవైడర్‌గా మారవచ్చు. యాప్ ద్వారా అవసరమైన సమయానికి యంత్రాలను బుక్ చేసుకోవచ్చు. మండల వ్యవసాయ అధికారి మాటల్లో: "వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలంటే యాంత్రీకరణ అనివార్యం. రైతులు దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఈ యాప్ ద్వారా సేవలు పొందడం వల్ల పెట్టుబడి తగ్గుతుంది. ప్రతి రైతు తమ మొబైల్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలి.

# బైబిల్ మిషన్ వ్యవస్థాపకులు ఫాదర్ దేవదాస్ జ్ఞాపకార్థ కూడిక

**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 68వ సర్వసభ్య సమావేశము పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో అనంతపురం నగర శివారులోని టీవీ టవర్ సంత్ గురు రవిదాస్ కాలనీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు, రాష్ట్ర ప్రభుత్వ క్రైస్తవ ప్రతినిధి ప్రొఫెసర్. కొడాలి విజయ్ కుమార్ ప్రసంగిస్తూ..దేవుని పరిచర్య కోసం ఎన్నుకొనబడిన వారు... దేవుడు చెప్పిన స్థలమునకు వెళ్లి సేవ చేస్తారనీ.. స్వకీయమైన ఆలోచనలతో సేవ చేసేవారు.. తమకు అనుకూలమైన స్థలములో, స్థితిలో పరిచర్య చేయుట వలన దేవుని వాక్యానుసారముగా పిలువబడిన వారిని వారి పిలుపు నుండి తప్పింపబడుటకు సాధనాలుగా వాడబడతారని తెలిపారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు మాట్లాడుతూ ఫాదర్ ఎం దేవదాస్ అయ్య సేవా పరిచర్య విషయాలను సభకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. శాంత వర్ధన్ , పాస్టర్ లాబాన్, పాస్టర్ విజయ్ సింహ గారు పాల్గొన్నారు. గౌరవ సలహాదారులు పాస్టర్ జీవ ప్రకాష్ ,పాస్టర్ శ్యాంసన్ నాయక్ ,పాస్టర్ చెల్లా కిషోర్, పాస్టర్ వై పి బాబు లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు బ్రదర్ ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు. అనంత కళ్యాణ్ దుర్గం మండలంలోని ఒంటిమిట్ట గ్రామంలో చర్చి నిర్మాణం కోసం ఆర్థిక సహాయము మొత్తము రూ.15,000 రూ.10,000 అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు రూ. 5,000 ప్రొఫెసర్. కొడాలి విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. తదనంతరం గౌరవ అతిధులను మూమెంటో శాలువాతో సత్కరించారు.



# వైకాపాలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం. .

## రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు హలుకూరు కాంత రాజు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆలద పల్లి పంచాయతీ ఆలద పల్లి గ్రామంలోని కరియమ్మ దేవస్థాన ఆవరణం నందు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ మరియు స్థానిక వైకాపా నాయకుల నేతృత్వంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు హలుకూరు కాంతరాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు హలుకూరు కాంతరాజు పార్టీ శ్రేణులకు సూచించారు. అలానే వైకాపాలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి గౌరవం ఇస్తామని ఈ మాట నేను కాదు అనేది మన నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప అన్నట్లని అందుకు ప్రతి కార్యకర్త గుర్తించుకొని వైకాపా పార్టీ తరపున ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టి ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరూ కలిసికట్టుగా పోరాడాలని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి పార్టీలో చురుకుగా పనిచేస్తున్న వారి సేవలను గుర్తించమన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు ప్రజలకు సంతృప్తి చెందేలా సేవలందించారని గుర్తు చేశారు. అలాగే గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు చేసే కమిటీలలో కోవర్టులకు అవకాశం లేకుండా కమిటీ సభ్యులు నాయకులు జాగ్రత్త వహించాలని, ప్రతి సభ్యుడు పార్టీ అభివృద్ధికై అంకితభావంతో పనిచేయాలన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులో ప్రతి నాయకుడుకు తీర్చిదిద్దే బాధ్యత పార్టీ తీసుకుంటుందన్నారు. కమిటీ సభ్యుల పదవులు వచ్చాయని అలసత్యం వహించ వద్దన్నారు మన పోరాటం రాక్షత ప్రభుత్వంతో అన్న విషయాన్ని గుర్తు చేసుకుని ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోకనాథ్, పంచాయతీ అధ్యక్షుడు రవికుమార్, సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న, ఎంపీటీసీ కంచప్ప, తాలూకా వైసిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు ఉప్పరపల్లి శివన్న, మాజీ సర్పంచ్ పేలుబండ ప్రసాద్, చిట్నడుకు రాజేష్, ఆటో తిప్పయ్య, ఊదుగురు నాగరాజు, స్థానిక నాయకులు రైతు విభాగం అధ్యక్షుడు వీర నాగప్ప, జగన్నాథ్, యోగేష్, వీరాపురం సురేష్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, భరత్ రాజు,బి కనకరాజు, హనుమక్క, నంజుండమ్మ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సేఫర్ ఇంటర్నెట్ డే 2026 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సాయంత్రం ఈనెల 10వ తేదీన జరుపుకునే సేఫర్ ఇంటర్నెట్ డే 2026 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్ఐసీ ఏడీఐఓ టి.భారతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ



సంవత్సరం సేఫర్ ఇంటర్నెట్ డే థీమ్ "స్మార్ట్ టెక్నాలజీ, సురక్షిత ఎంపికలు -- కృత్రిమ మేధస్సు (ూ×) ను సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా వినియోగించడం"గా నిర్ణయించబడిందని తెలిపారు. సేఫర్ ఇంటర్నెట్ డే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో రెండవ మంగళవారం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. ఇంటర్నెట్ మరియు ఏఐను సురక్షితంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించాలనే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, సైబర్ హైజీన్‌కు సంబంధించిన ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం, సైబర్ ముప్పులు మరియు వాటి నివారణ చర్యలపై విద్య కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉందన్నారు. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీవత్) ఆధ్వర్యంలో, ×ూజూూ ప్రాజెక్ట్ కింద, ఎన్ఐసీ మరియు ఇతర సంస్థల సహకారంతో ఫిబ్రవరి 10, 2026 న దేశవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతోంది.



# బిజెపి పదాధికారుల సమావేశం..

## - పాల్గొన్న బీజేవైఎం అధికార ప్రతినిధి రవితేజ రెడ్డి

**హిందూపురం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ,యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి నాయకత్వంలో తిరుపతి రాష్ట్ర పదాధికారులు ,జిల్లా అధ్యక్షులు సమావేశం అనంతరం హిందూపురం నుండి నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ యువజన రాష్ట్ర అధికార ప్రతినిధి రవితేజ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులతో కలిసి తిరువన్నామలై అరుణాచలేశ్వర స్వామి గిరి ప్రదక్షణ చేయడం జరిగినది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతటి గొప్ప అవకాశం అరుణాచలేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించినందుకు, రాష్ట్ర నలుమూలల నుండి యువ మోర్చా మిత్రులతో కలిసి దైవకార్యంలో పాల్గొన్నందుకు నా అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా పార్టీ పెద్దలందరికీ ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# జాప్ ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కటారు రామచంద్రారెడ్డి ఎన్నిక...

**అనంతపురం, మేజర్ న్యూస్ :** విజయవాడలోనీ శ్రీ పాద కన్వెన్షన్ సెంటర్ లో జాప్ ఆధ్వర్యలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్ యూ జే ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మీనాక్షి సుందరం, వైస్ ప్రెసిడెంట్ రాజేంద్ర తో పాటు జాప్ ఫౌండర్, ఛైర్మన్ ఉప్పల లక్ష్మణ్ మరియు జాప్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ ఛైర్మన్ లక్ష్మణ్ నాయకత్వంలో జర్నలిస్టులకు సంబంధిన అనేక అంశాలపై జాతీయ,రాష్ట్ర నేతలు చర్చించారు.అంతేకాకుండా రాష్ట్ర అక్రిడేషన్ కమిటీలో జాప్ యూనియన్ కు అవకాశం కల్పించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ సమస్య పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి దృష్టి కి తీసుకెళ్తామని తెలిపారు. అంతేకాకుండా రాష్టంలో నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న జర్నలిస్టుల కోసం జాప్ యూనియన్ ఎలప్పుడు జర్నలిస్టుల రక్షనే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఇందుకోసం యూనియన్ లో ఉన్న ప్రతి సభ్యుడు ప్రతి నేత జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలన్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమ దృష్టి , జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు జాప్ యూనియన్ మరింత ఉధృతంగా పోరాటాలు చేయాల్సి ఉందని .ఈ నేపథ్యంలోనే జర్నలిస్టుల సమస్యల పోరాటం కోసం యూనియన్ మరింత పటిష్టం చేసేందుకు అనంతపురం జిల్లా కు చెందిన కటారు రామచంద్రారెడ్డిని జాబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని జాబ్ ఛైర్మన్ ప్రకటించారు.అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ప్రస్తుతం కొనసాగుతున్న జాప్ యూనియన్ అన్ని కార్యవర్గాలను రద్దు చేస్తున్నామని తెలిపారు. నేటి నుండి నూతనంగా జాప్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జాప్ యూనియన్ జిల్లాల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు



చేపడుతామని తెలిపారు అదే విధంగా రాబోయే మార్చి నెలలో ఎన్ యూ జే ఐ జాతీయ సమావేశం తో పాటు కొత్తగా ఏర్పడబోతున్న నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని అధికారిక సమావేశం విజయవాడలో పెద్ద ఎత్తున జర్నలిస్టుల సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జాబ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన రామచంద్రారెడ్డినీ ఎన్ యు జె ఐ జాతీయ నాయకులతో పాటు జాప్ ఫౌండర్ ఛైర్మన్ ఉప్పల లక్ష్మణ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గలిబిపల్లి నుండి కుర్లపల్లి రహదారికి భూమిపూజ



లేపాక్షి మేజర్ న్యూస్ : - ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండలం లోని గలిబిపల్లి నుండి కుర్లపల్లి గ్రామం వరకు రహదారి నిర్మాణం కొరకు రూ .75 లక్షలు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల ద్వారా మంజూరు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సోమవారం నూతన రహదారి నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ లేపాక్షి మండలం అభివృద్ధి లక్ష్యంగా సుమారు 60 కోట్లతో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నారని, బాలకృష్ణ ఎక్కడున్నా నియోజకవర్గం కోసమే ఆలోచిస్తారని, త్వరలోనే అన్ని పంచాయతీలలో డ్రైనేజీలు , సిసి రోడ్ల పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గలిబిపల్లి కుర్లపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కామ్రేడ్ రవూఫ్ 12వ వర్ధంతి



కదిరి, మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని కుటాగులలో సోమవారం కామ్రేడ్ రవూఫ్12వ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపంకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. పలువురు మాట్లాడుతూ కామ్రేడ్ రవూఫ్ కుటాగుళ్ల నందు 1924లో జన్మించారని, పీడిత ప్రజల మనసుల్లో నేటికీ ఆయన ముద్రవేసుకున్నట్లు పేర్కొ న్నారు. నాటి రోజుల్లో దోపిడీ, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నభారత కమ్యూనిస్టు పార్టీ ఆ పార్టీ వైపు అడుగులు వేస్తూ పగలు కోర్టు కేసులు చేసుకుంటూనే రాత్రులు గ్రామాల్లో విస్తృతంగా ప్రజల్లో చైతన్యం అవగాహన సదస్సులు నిర్వహిస్తూ విప్లవోద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. . దాదాపు 20 సంవత్సరాలు జైలు జీవితం గడిపి తను నమ్మిన రాజకీయ విలువ, పోరాటం పట్ల ఎక్కడా రాజీ పడని విప్లవ యోధుడు కామ్రేడ్ చారు మోజిందార్ చెప్పినటువంటి ఒక వ్యక్తి కొంతకాలం విప్లవకారుడుగా ఉండవచ్చు తుదిశ్వాస వరకు విప్లవకారుడుగా కొనసాగినట్లు తెలిపారు. కార్యక్రమంలోబహుజన నాయకులు హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ రామన్న, రజక సంఘం నాయకులు, గంగన్న, శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, దేరింగుల భాస్కర శివయ్య, రాజు, కే గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతానికి పనిచేయాలి

- వైకాపా నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలో వైఎస్సార్సీపీ గ్రామస్థాయి కమిటీలు నియామకం, పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల కన్వీనర్ చిట్టిబాలఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలు పంచాయతీల్లో పర్యటించి సమావేశాల్లో పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్నఅన్ని పంచాయతీలలో పర్యటించి పార్టీ బలోపేతానికి కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మండల కమిటీలలో ఉన్నవారే కాకుండా కొత్తవారిని కూడా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్సాహవంతులైన నాయకులను ఎంపిక చేసి పార్టీరాబోయే ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి, సుధాకర్, ఎన్ హెచ్ భాష, తిరుపాల్ రెడ్డి తోపాటు గ్రామస్థాయి నాయకులు పులగంపల్లి, దొన్నికోట, కురుమాల, మసకవంకపల్లి, నల్లమాడ గ్రామాల్లో నాయకులు పాల్గొన్నారు. నేడు రెడ్డిపల్లి, వేళ్ళమద్ది, వంకరకుంట, చారుపల్లి, కొండకింద తండా తదితర గ్రామాల్లో నాయకులు పర్యటిస్తున్నట్లు తెలిపారు..గ్రామస్థాయి కమిటీ నాయకులు అందుబాటులో ఉండాలన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సొంత పంచాయతీలో చురుకుగా పాల్గొన్న కోడిపల్లి కామరాజు**

అగళి మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి భయపెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన పార్టీ అండగా ఉంటుందని అగ ళి ఇన్చార్జ్ రొళ్ల జెడ్ పి టి సి అనంతరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపారు. మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు సమావేశాన్ని అగళి మండలంలో సోమవారం ఆర్జీపల్లి, కోడిపల్లి





పంచాయతీలలో నిర్వహించారు. జెడ్పిటిసి అనంతరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు చురుకైన కార్యకర్తలను గుర్తించి గ్రామ కమిటీలో చేర్చాలని సూచించారు. కమిటీలో ఉండే కార్యకర్తల డేటా నేరుగా జగనన్న డాష్ బోర్డుకి లింక్ అవుతుందని వారికి పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్ర బిందువుగా ఉంటారని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని నమ్మకంగా చెప్పారు. అమరాపురం మండలం పరిశీలకులు కోడిపల్లి కామరాజు తన సొంత పంచాయతీ అయిన కోడిపల్లి గ్రామం లో రచ్చబండ కార్యక్రమంలో గ్రామ కమిటీలో చాలా చురుకుగా పాల్గొని గ్రామ కమిటీలు ఎంపికలో పాల్గొన్నారు. అనంతరం అగళి ఇన్చార్జులు అనంతరాజు, భూతరాజు, కన్వీనర్ లు స్టూడియో శ్రీనివాసు, పంచాయతి కన్వీనర్ రామచంద్రప్ప ల కు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లు అనంతరాజు, భూతరాజు కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ పంచాయతీ కన్వీనర్ రామచంద్రప్ప అమరాపురం మండల అబ్జర్వర్ కోడిపల్లి కామరాజు, గంటా నాగరాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గంగాధర్,రవి,ప్రశాంత్, మను, హరీష్,నవీన్, రంగప్ప, దళిత యువ నాయకుడు ఈరన్న,కిట్టప్ప, ఎస్.నాగరాజు,కాంతన్న తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు నేతన్న భరోసా రూ.25000 వెంటనే అమలు చేయాలి

**ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు చేనేత కార్మికులను ఆదుకుంటామని ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం రోజున చేనేత కార్మికులకు నేతన్న భరోసా రూ.25000 వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ క్లినిక్ లో భాగంగా ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా 25 వేల తో పాటు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, అలాగే చేనేతకు జీఎస్టీని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించి చేనేత పరిశ్రమను కాపాడుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ముఖ్యమంత్రి హామీ ఇచ్చి 8 నెలలు అయినా ఇప్పటివరకు ఒక్క పథకం కూడా అమలు కాలేదు కావున ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టి రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు 1000 కోట్లు కేటాయించి చేనేత కార్మికులకు నేతన్న భరోసా 25 వేల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు 50 వేల రూపాయలు చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని ఏవో ఎస్ కే కుప్రాకి వినతి పత్రం సమర్పించారు. ఈ విధంగా పలు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు తక్షణమే పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి వృత్తి పరికరాలను సబ్సిడీతో పంపిణీ చేయాలనీ 11 రకాల చేనేత వస్త్ర ఉత్పత్తుల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలనీ కోరారు. చేనేత వస్త్ర ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలి చేనేతలకు ప్రత్యేక బ్యాంకులను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలనీ చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలు కేటాయించాలన్నారు. చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలం ఇచ్చి పక్కా ఇల్లు మరియు వర్క్ షెడ్లు ప్రభుత్వమే ఉ చితంగా నిర్మించి ఇవ్వాలి హ్యాండ్లూమ్ ఆఫీస్ ధర్మవరం లో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, ఉపాధ్యాయులు విజయభాస్కర్, చెన్నంపల్లి శ్రీనివాసులు, పాలగిరి శ్రీధర్, సంకారపు రాజు, జింక కేశవ,చిన్నకోట్ల మల్లికార్జున, బాల రంగయ్య చిప్పల మల్లికార్జున పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో సిఐటియు ఏపీ రైతు సంఘం, ఏపీ కౌలు రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 2026 లేబర్ కోడ్స్ రద్దుకై దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం అనే పోస్టర్ లని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకమిటీ సభ్యులు వెంకట్రాముడు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవే టుకరణ ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించాలని, కొత్త ఉపాధి చట్టం జిరాంజీ రద్దు చేయాలని ఉపాధి 200 రోజులు పని కల్పించాలి,600 వేతనం ఇవ్వాలి, కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ 20000, పంట రుణాలు ఇవ్వాలి, అన్నిపంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్ వివోఏ ఆర్పి సమగ్ర శిక్ష నేషనల్ హెల్త్ స్కీమ్ వర్కుల ను ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించా లని, బిల్డింగు, ముఠా, ఆటో, గిగ్ వర్క్స్, మొదలైన అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్తో కూడిన సమగ్ర చట్టం చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ తదితర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తదితరుల డిమాండ్ల సాధనకై 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు వెంకటేష్, నరసింహ, సుధాకర్, ఆనంద్, రాజురావు, రైతు సంఘం నాయకులు ఫక్రుద్దీన్, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

– ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులకు ఏపీ జిఈఏ నాయకులు వినతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలపై రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో చర్చించి.. బడ్జెట్ కేటాయించేలా గళం వినిపించాలని రాయదుర్గం శాసనసభ సభ్యులు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులకు సోమవారం నగరంలోని ఆయన కార్యాలయంలో ఏపీ జిఈఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన 4 పెండింగ్ డీఏలు , ఐఆర్ , పీఆర్సీ సీపీఎస్ రద్దు వంటి అంశాలపై రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి రాము నాయక్, రాష్ట్ర కార్యదర్శులు , హనుమంతు, మహిళా విభాగ రాష్ట్ర కార్యదర్శి సుజాత, రాయదుర్గం తాలూకా అధ్యక్షులు నవీన్, జిల్లా నాయకులు వేణుగోపాల్, నాగరాజు, కలీం, వసంత, రఫీ, మారుతి ప్రసాద్ , లలిత కుమారి, తిమ్మరాజు, ఈశ్వరయ్య, భగీరథ రెడ్డి , శ్రీనివాసులు, మహేష్ నాయక్, నీలకంటేశ్వర్ నాయుడు, సుస్మిత,తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర సెంటర్లను పరిశీలించిన ఎంపీడీఓ

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జీనులకుంట రోడ్డు నందు సోమవారం అక్షరాంధ్ర సెంటర్లను ఎంపీడీఓ రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిరక్షరాస్యులకు అక్షరాస్యతే ధ్యేయంగా అక్షరాంధ్ర సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా సెంటర్లను పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపియం సూర్యనారాయణ,అక్షరాంధ్ర సెంటర్ల వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సంఘటిత పోరాటంతోనే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం

రాష్ట్ర చైర్మన్ దూసి భానుజీ రావు సారథ్యంలో అనంతలో మహా జన సభ విజయవంతం
ఉమ్మడి అనంతపురం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక నూతన శకానికి నాంది

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి మహా జన సభ ఆదివారం స్థానిక డిఎంహెచ్ ఓ కమిటీ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర చైర్మన్ దూసి భానుజీ రావు అధ్యక్షతన మరియు పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉద్యోగుల హక్కులు, సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించడమే కాకుండా, జిల్లా శాఖను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఈ సమావేశం ఒక వేదికగా నిలిచింది. దూసి భానుజీ రావు రాష్ట్ర చైర్మన్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర చైర్మన్ దూసి భానుజీ రావు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఆయన ఉద్యోగులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మనమే ముందున్నామని గుర్తుచేశారు మన సమస్యలు పరిష్కారం కావాలన్నా, మన హక్కులు మనకు దక్కాలన్నా సంఘటిత పోరాటమే శరణ్యం," అని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా జేఏసీని బలోపేతం చేస్తున్నామని, అనంతపురం జిల్లాలో కూడా బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఉద్యోగ భద్రత మరియు సమాన పనికి సమాన వేతనం వంటి న్యాయమైన డిమాండ్లను సాధించుకునే వరకు విశ్రమించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర రాష్ట్ర నాయకుల ప్రసంగాలు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న పలువురు రాష్ట్ర నాయకులు తమ సందేశాన్ని అందించారు రీ పి. గురునాథ్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ సంఘం యొక్క ఆశయాలను, రాష్ట్ర కమిటీ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఉద్యోగి జేఏసీ సభ్యత్వం కలిగి ఉండాలని కోరారు. దివాకర్ బాబు గారు రాష్ట్ర వైస్ చైర్మన్ పంచాయతీ రాజ్ పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి



పరిష్కారానికి రాష్ట్ర కమిటీ కట్టుబడి ఉందన్నారు. సుశీల గారు రాష్ట్ర వైస్ చైర్మన్ – సంక్షేమ శాఖ మహిళా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై గళం విప్పారు. . అనిల్ రాష్ట్ర కోశాధికారి పశు సంవర్ధక శాఖ ఉద్యోగులంతా క్రమశిక్షణతో సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. బి. వరపుత్ర జాయింట్ సెక్రటరీ –కడప షేక్ మస్తాన్ జాయింట్ సెక్రటరీ కర్నూలు పి. లవ రాజు తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అమ్మినేని చంద్ర శేఖర్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొని అనంతపురం జిల్లా ఉద్యోగులకు తమ మద్దతు తెలిపారు. ఈ సభకు ఈశ్వరయ్య జిల్లా అధ్యక్షులు అధ్యక్షత వహించి, సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం సమావేశంలో అత్యంత కీలకమైన ఘట్టంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. రాష్ట్ర చైర్మన్ దూసి భానుజీ రావు సమక్షంలో, సభలో పాల్గొన్న ఉద్యోగులందరి ఆమోదంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా కమిటీ వివరాలు జిల్లా చైర్మన్ ఎం. ఈశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. వరప్రసాద్ జిల్లా కోశాధికారి ఎం. జి. మురళి రాఘవ వీరితో పాటు 23 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. వివిధ శాఖల నుండి ప్రాతినిధ్యం వహించే నూతన సభ్యులు: మెడికల్ డిపార్ట్మెంట్: కేశవ నాయుడు, సిద్ధయ్య లైబ్రరీ డిపార్ట్మెంట్: శిరీష కుమారి వెటర్నరీ డిపార్ట్మెంట్: బి. మహేంద్ర, సాకే చంద్ర. టీ విశ్వనాథ్ డిజియబుల్ వెల్ఫేర్: సిరాజుద్దీన్ కన్స్యూమర్ కోర్టు: శివానంద్ గౌడ్ విజిలెన్స్ డిపార్ట్మెంట్: రాధాకృష్ణ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్: ప్రసాద్ బి.సి. వెల్ఫేర్: వెంకట సుబ్బయ్య హార్టికల్చర్: రామకృష్ణ పంచాయతీ రాజ్: కిరణ్ కుమార్ మైన్స్ జియాలజీ: నాగమహేష్ నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి సి. వరప్రసాద్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర చైర్మన్. ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుని జిల్లాలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చివరిగా జిల్లా ట్రెజరర్ మురళీ రాఘవ వందన సమర్పణ చేశారు. ఈ మహా జన సభలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## టిడిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట

**తనకల్లు,మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సోమవారం అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకుడు చారుపల్లి కృష్ణారెడ్డిని పరామర్శించారు. తనకల్లు మండలం లోని గందోడివారిపల్లెకు చెందిన కృష్ణారెడ్డి ప్రస్తుతం కదిరిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కందికుంట అక్కడికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కృష్ణారెడ్డికి అందుతున్న వైద్య చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను ప్రశ్నించి తెలుసుకున్న ఎమ్మెల్యే, అవసరమైతే మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కృష్ణారెడ్డి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి కృష్ణారెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ఇటువంటి నాయకులు పార్టీకి బలమని పేర్కొన్నారు.ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి లోటు ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ బి. శంకర్ నాయుడు, రాజారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి నా కష్టాన్ని గుర్తించలేదు...!

- నాకు న్యాయం జరగలేదు..
- ప్రజా సమస్యల పరిష్కారానికి అవకాశం ఇవ్వలేదు..
- జేసీ ఫ్యామిలీతో కలిసి పనిచేయాలని నా నిర్ణయం
- నేను ఏ పార్టీలో ఉన్న ప్రజా సమస్య పరిష్కారమే నా లక్ష్యం
- వైసిపి మైనారిటీ జిల్లా అధ్యక్షులు గయాజ్ బాషా మున్నా
- వైసిపి నుండి తెదేపాలోకి మున్నాకు ముహూర్తం ఖరార్

తాడిపత్రి, మేజర్ న్యూస్: వైసిపి పార్టీ నా కష్టాన్ని గుర్తించలేదని, నాకు న్యాయం జరగలేదని వైసిపి మైనారిటీ జిల్లా అధ్యక్షులు గయాజ్ బాషా మున్నా అన్నారు. ఈ సందర్భంగా ఆయన తాడిపత్రి పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 2013 నుండి నా రాజకీయ ప్రయాణం మొదలై 10 సంవత్సరాలు గడిసింది. అయితే నేను రాజకీయాల్లో రావడానికి ప్రధాన కారణం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు రావడం జరిగింది. నేను ఏ పార్టీలో ఉన్న ప్రజల కోసం నా సొంత నిధులతో సేవ చేయడం జరిగిందన్నారు. గత పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా ముందుకు వెళ్లాలని అనుకున్నాను. అయితే అధికార పార్టీ నాయకులు కొంతమంది నా ప్రయత్నం కి నిరాశ కల్పించారు. దీంతో నేను కష్టపడ్డ పార్టీ లో నన్ను గుర్తించని పార్టీ ఎందుకు అని నిరాశతో దూరం ఉండడం జరిగిందన్నారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్ సమయంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, జెసి పవన్ కుమార్ రెడ్డి, ప్రస్తుతం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పార్టీలో కలిసి పని చేద్దామని ఆహ్వానించడం జరిగిందన్నారు. కానీ నేను కొన్ని నా వ్యక్తిగత సమస్యల వల్ల పార్టీలోకి వెళ్లకుండా నిరాకరించడం జరిగిందన్నారు. అయితే మరో అవకాశాన్ని కల్పిస్తూ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పట్టణాభివృద్ధి కోసం పార్టీలో కలిసి పనిచేయడానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. నా ఆలోచన నిర్ణయంతో జేసీ ఫ్యామిలీతో కలిసి పని చేయడానికి సిద్ధమయ్యాను.చైర్మన్ జేసి అభివృద్ధిపై ఆలోచన, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధిపై వాక్చాతుర్యం, జేసీ పవన్ రెడ్డి మంచి మనస్తత్వం నేను మెచ్చి పార్టీలో చేరాలని అనుకోవడం జరిగిందన్నారు. అందుకు బుధవారం 11న ఉ 10గం జేసీ ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నేను ఏ పార్టీలో ఉన్న ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని అన్నారు. నా నిర్ణయాన్ని ప్రజలు ఆలోచించి, ప్రజాసేవ కోసం మీ ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని కోరారు. పెద్దలు నాకు ఇస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ అభివృద్ధి,పట్టణ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.



### అంగరంగ వైభవంగా జరుగుతున్న

# అశ్వర్థ బ్రహ్మోత్సవాలు

**– స్వామివారి పెరిగిన హుండీ ఆదాయం – మొత్తం రూ.14,76,240**




**తాడిపత్రి మేజర్ న్యూస్:** పప్పురు మండలంలోని అశ్వత్థ నారా యణ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. ఈ సందర్భంగా 3వ ఆదివారం జరిగిన బ్రహ్మోత్స వంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఎండోమెంట్ అధికారులు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని జరిపారు. హుండీ లెక్కింపులో భాగంగా ఆదాయం మొత్తం రూ. 14,76,240 వచ్చినట్లు తెలిపారు. గతంతో పోల్చుకుంటే 3 వారం స్వామివారి హుండీ ఆదాయం 1,41,859 పెరిగినట్లు ఈ. ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం.వన్నూర్ స్వామి మరియు ఆలయ కమిటి చైర్మన్ బిదేల శివ శంకర్ రెడ్డి , ఆలయ కమిటి సభ్యులు , గ్రామస్థులు, భక్తదులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పెద్ద పప్పూరు బ్రాంచ్ పాల్గొన్నారు.

### అనంతపురంలో సెంట్రల్ జీఎస్టీ డీఎస్పీపై

# టాక్సీ డ్రైవర్ల ఆగ్రహం!!

**తపోవనం వద్ద ఘర్షణ.. నాలుగో పట్టణ సీఐకి ఫిర్యాదు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**

అనంతపురం నగరంలో శుక్రవారం, సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. సెంట్రల్ జీఎస్టీ కార్యాలయంలో డీఎస్పీ స్థాయి అధికారిగా పనిచేస్తున్న ఒక అధికారి సొంత పనుల నిమిత్తం అనంతపురానికి వచ్చారు. పనులు ముగించుకున్న అనంతరం నగరంలోని తపోవనం ప్రాంతంలో తన కారును పార్క్ చేసి ఉండగా ఈ ఘటన జరిగింది. సంబంధిత సెంట్రల్ జీఎస్టీ డీఎస్పీ అధికారి ఇప్పటికే యాప్‌లో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల రిక్వెస్ట్‌ను అంగీకరించినట్లు సమాచారం. ఆ యాప్ ద్వారా సంప్రదించిన ప్రయాణికులను కారులో ఎక్కించుకునే ప్రయత్నం చేస్తుండగా, తపోవనం వద్ద ఉన్న స్థానిక టాక్సీ డ్రైవర్లు ఒక్కసారిగా అడ్డుకున్నారు. “ఇలా లిఫ్ట్‌లు ఇస్తే మా కడుపు కొట్టదు” అంటూ టాక్సీ డ్రైవర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారితో వాగ్వాదానికి దిగారు. మాటల దాకా పరిమితమైన వివాదం క్రమేణా ఘర్షణకు దారి తీసింది. ఈ ఘటనలో సెంట్రల్ జీఎస్టీ డీఎస్పీ తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది.

తనకు జరిగిన అన్యాయంపై ఆందోళన చెందిన జీఎస్టీ అధికారి వెంటనే అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, సీఐ జగదీష్ గారి వద్ద ఫిర్యాదు చేశారు. తనను అడ్డుకోవడమే కాకుండా అవమానకరంగా ప్రవర్తించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ విషయమై నాలుగో పట్టణ సీఐ జగదీష్ స్పందిస్తూ, “ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నాం. అందరి వాదనలు విని, సాక్ష్యాల ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేశారు.

ఈ ఘటన నగరంలో చర్చనీయాంశంగా మారింది. లిఫ్ట్ యాప్‌ల వినియోగం, టాక్సీ డ్రైవర్ల ఉపాధి సమస్యలపై మరోసారి చర్చకు తెరలేపిన ఘటనగా స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.